# కర్నూలు । నంద్యాల వార్త

10 ఆగస్టు, 2024 శనివారం పేజీలు 4


## మన చదువు ఉన్న స్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుస్తుంది

- విద్యార్థినిలు బాగా చదువుకొని అన్నిరంగాల్లో రాణించాలి
- రాష్ట్ర నాయ్య, మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్



**నంద్యాల, ఆగష్టు 9, ప్రభాతవార్త ప్రతినిధిః**
మన చదువు ఉన్నస్థాయి నుంచి ఉన్నత స్థాయికి చేరుస్తుందని ప్రతి ఒక్కరు ఒక టార్గెట్ పెట్టుకొని చదువుకొని మంచిస్థాయిలో ఉండాలని చదువు చెప్పిన ఉపాధ్యాయులకు అలాగే తల్లిదండ్రులకు సమాజానికి మంచిపేరు తీసుకురావాలని రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ విద్యార్థినిలకు సూచించారు. నంద్యాల పట్టణంలోని ఎస్‌వైవిసిపి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల నందు డిఐఈఓ సునీత, కళాశాల ప్రిన్సిపాల్ సోమశేఖరప్ప, ఉర్దూ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కరిముల్లా అధ్వర్యంలో నంద్యాల ప్రభుత్వ బాలికల కళాశాల నందు నిర్వహించిన ఉచిత పాఠ్యపుస్తకాలు మరియు నోటు బుక్కుల పంపిణి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ పాల్గొని పాఠ్యపుస్తకాలను పంపిణి చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ విద్యార్థినిలు బాగ చదువుకొని అన్నిరంగాల్లో రాణించాలని వారికి కావాల్సిన సౌకర్యాలు ప్రభుత్వం తరుపున ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం అధ్యాపకులు మంత్రి ఫరూక్‌కు మంచినీళ్ల సరిగా రావడం లేదని తెలియజేయడంతో వెంటనే మున్సిపల్ కమిషనరుకు ఫోన్‌చేసి ఇక్కడ మున్సిపల్ కొళాయిని ఏర్పాటు చేయాలని మంత్రి అదేశించారు. అదేవిధంగా విద్యార్థినిలు మాకు కంప్యూటర్, టైపు కావాలని కోరగా ఖచ్చితంగా ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. అనంతరం అధ్యాపకుల బృందం మంత్రి ఫరూక్‌ను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు సవాల్ సర్కిల్..
## నిన్ను వదలమంటున్న సర్కిల్..!

- ముగ్గురు సీఐలు, ఇద్దరు ఎస్ఐలు, ఒక హెడ్‌కానిస్టేబుల్ సస్పెండ్

**నందికొట్కూరు సర్కిల్ అంటేనే హడలిపోతున్నారు. అందరి నోట్లో పోలీసుల పనితీరుపై చర్చ. ఈ సర్కిల్ పోలీసులకు సవాల్‌గా మారింది. ఇక్కడ పనిచేస్తున్న వారితో పాటు ఇక్కడ పనిచేసి ఇతర ప్రాంతాలకు వెళ్లిన క్రమశిక్షణ వేటు తప్పడంలేదు. ఉన్నతస్థాయి అధికారులు సస్పెన్షన్‌కు గురవుతున్నారు. ఈ సర్కిల్ నుంచి బదిలీపై వెళ్లిన నిన్ను వదలనంటూ వేటు వెంటాడుతూనే ఉంది. దీంతో ఈ సర్కిల్‌లో పోలీసులు పని చేయడానికి కత్తిమీద సాముల మారింది. ఇక్కడ మరో లాఠీ దెబ్బ ఏమంటే అధికార పార్టీలో రెండు వర్గాల మధ్య పోరు. నందికొట్కూరు పోలీసు సర్కిల్‌లో సస్పెన్షన్ల పరంపర కొనసాగుతుంది. ఇలా చేయడం తప్పని తెలిసి చేసిన పోలీసు ఉన్నతాధికారులకు వారు చేసిన పనులే భస్మాసుర హస్తాలుగా మారాయి.**



**మిడుతూరు, ఆగస్టు09, ప్రభాతవార్త;**
ఇప్పటికే నందికొట్కూరు పోలీస్ సర్కిల్ నుంచి ముగ్గురు సీఐలు, ఇద్దరు ఎస్ఐలు, ఒక హెడ్‌కానిస్టేబుల్ సస్పెన్షన్‌కు గురయ్యారు. అలాగే ఈ సస్పెన్షన్‌లో మరొక ట్విస్టు ఏమిటంటే ఒక్కొక్క పోలీసు అధికారి ఒకటి లేదా రెండు కేసుల్లో రెండు సస్పెన్షన్‌లు గురైనట్లు తెలుస్తోంది. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఇద్దరుఅధికారులు ఇక్కడ విధులు నిర్వహించి ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారిపై సస్పెన్షన్ వేటు పడింది. ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఇక్కడ పోలీసుల విధులు నిర్వహించలంటే ఒత్తిడికి గురవుతున్నారు. దీనికి తోడు అధికార పార్టీలోనే రెండు వర్గాల్లో పోలీసుల బదిలీలపై నువ్వా నేను అంటూ పోటీ తారా స్థాయికి చేరుకోవడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేని పరిస్థితి. అధికార పార్టీలోని రెండువర్గాల అధికారులబది ఈల గొడవ రాష్ట్ర రాజధాని అమరావతికి చేరిందంటే వారి మధ్య పోటీ ఏ స్థాయిలో ఉందో అంచనా వేయలేని పరిస్థితి. పోలీసు అధికారులు పోలీసు సర్కిల్ సవాల్‌ను ఏ విధంగా ఎదుర్కొంటారో వేచి చూడాలి.

## రాష్ట్రంలో రెడ్ బుక్కు రాజ్యాంగం నడుస్తుంది : మాజీ సియం జగన్

: వైసిపి పార్టి కార్యకర్తలకు అండగా ఉంటాం : మాజీ సియం
: బాదితుల పక్షాన న్యాయం జరిగే వరకు పోరాటము చేస్తా
: హత్య చేసిన వారిపై.. చేయించిన వారిపై కేసులు పెట్టాలి



**నంద్యాల, అగస్టు 9,ప్రభాతవార్తప్రతినిధి**
నంద్యాల జిల్లా మహానంది మండలంలోని సీతారామపురములో ఈ నెల 3వ తేదిన అర్ధరాత్రి దాటిన తర్వాత పుసులేటి సుబ్బ రాయుడు, ను హత్యము చేయడముతో పాటు అడ్డువచ్చిన అతని బార్య సుబ్బమ్మను కూడా నరకడము జరిగిందిమృతి చెందిన సుబ్బ రాయుడు కుటుంబాన్ని మాజీ ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారము పరామర్శి ంచడానికి సీతారామపురముకు రావడము జరిగింది. జగన్ రాక సందర్బముగా బారీ ఎత్తున పోలీసులను మొహరించారు. పోలీసుల వలయంలో జగన్ పరామర్శి జరిగింది. ఓర్వకల్లు విమానాశ్రయానికి చురుకున్న జగన్‌కు అడుగడుగునా వైసిపి శ్రేణులు స్వాగతము పలికారు. ఎట్టకేలకు 1గంటలకు జగన్ సీతారా మపురము చేరుకున్నారు. అక్కడ మృతుడు సుబ్బరాముడు చిత్రపటానికి పూలమాల వేసి నివాల్లు అర్పించారు. అనంతరము మృతుడు బార్య పిల్లలను ఓదార్చారు. అనంతము ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లఓ మాజీ సియం మాట్లాడుతూ సీతారామపురము సుబ్బరాయుడు అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు బుడ్డారెడ్డి శ్రీనివాస ఒడ్డి మరియు అతని అనుచరులు సైరవిహారము చేస్తు దారుణంగా హత్య చేశారన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా అదుపు తప్పాయని చెప్పారు.రాష్ట్ర ంలో రెడ్ బుక్కు రాజ్యాంగము నడుస్తున్నదని చెప్పారు. బాదితుకలు పార్టి ఎల్లప్పుడు అండగా ఉంటుందని చెప్పారు. ఎవరు భయాందోలన చెందవద్దని పార్టి మీకు కుటుంబాలను తోడుగా ఉంటుందని చెప్పారు. రాష్ట్రంలో అరాజకపు పాలన సాగు తుందని రోజుకు ఒక చోట వైసిపి నాయకులను కార్యకర్తలను హత్య చేస్తున్నారని చెప్పారు. ఇక్కడే కాకుండా అళ్లగడ్డలో వైసిపి నాయకుడు భూమా కిశోరురెడ్డి అనుచరుడైన చాకలి శ్రీనివాసులను తీఈవ్రంగా గాయపరచిన ఘనటలో బాదితున్ని అతని కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని చెప్పారు. ఇక్కడ టిడిపి నాయకులు తమ అదిపత ఓయచము కోసం వైసిపి మద్దత్తు తెలిపిన సుబ్బరాయుడు, నారపురెడ్డి పెద్దిరెడ్డి మరికొందరిని హత్య చేయాలని పథకము పన్ని అందులో బాగంగానే పెద్ద సుబ్బ రాయుడును అత్యంత దారుణ గా హత్య చేశార న్నారు. అయితే గ్రామంలో ఉద్రిక్త వాతావరణము ఉందని తెలిపినా ఘర్షణ వాతావరణము ఉందని అదనపు బలగాలను ఉందుకు పంపలేదో చెపా ్పలని ప్రశ్నించారు. ఈ ఘటన చంద్రబాబు, లోకేష్, స్థానిక ఎమ్మెల్ఎ అండదండలతో స్థానిక టిడిపి నాయుడు బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి సాక్షాత్తు యస్ఐ సమక్షంలో సుబ్బరాయుడు హత ్య చేయడము అడ్డు వచ్చిన బార్య సుబ్బమ్మపై దాడి చేసి గాయపరచారన్నారు. హత్య చేసిన వారిపై మరియు చేయించిన వారిపై కేసులు ఎందుకు పెట్టలేదో పోలీసులు అదికారులు చెప్పాలన్నారు. హత్య జరుగుక ముందుకు జరిగిన తర్వాత బుడ్డారెడ్డి శ్రీనివాసరెడ్డి ఎమ్మెయల్ఎకు పోర్ చేయలేదా. వారి కాల్ రికార్డులు పరిశీలించాల న్నారు. రాష్ట్రంటంలో జరుగుతున్న ఘటనల్లో అన్నీ ఇలాగే జరుగతున్నాయని చెప్పారు. రాష్ట్రంలో అలా అండ్ అర్డర్ పూర్తిగా క్షినించాలని అన్నారు. న్యాయ స్థానములో బాదితుల పక్షాన పోరాటము చేసా ్తమని బాదితుల పక్షాన అండగా నిలుస్తామని చెప్పారు. వీరందరికి గ్రామంలోఓ స్వేచ్చగా ఉండేందుకు పోలీసులు రక్షణ కల్పించాలని అందు కోసం న్యాయ స్థానాల నుండి అదే శాలను తీసుకొచ్చేందుకు కృషి చేస్తామన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడావలపిన బాద్యత ప్రభుత్వానిదిన అన్నారు. టిడిపి ప్రభుత్వం ఎన్నికలవేల ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవే ర్చాలని అలలోచనలేకుండా గతీ రెండు నెలల్లో టిడిపి ప్రభుత్వం రాష్ట్రంలో అరాచక పాలన మారణహోమం సృష్టిస్తున్నారని తెలిపారు. చంద్రబాబునాయుడు అనే వ్యక్తి ప్రజలకు మోసపు మాటు చెప్పి ఓట్లు వేయించుకున్నాడని హామీలు నెరవేర్చలేదని ప్రజలు ఫ్రశ్నిస్తారని రాష్ట్రంలో దాడబులు హత్యలు చేస్తూ ప్రక్కదారి పట్టించే కార్యక్రమం చేస్తున్నారని చెప్పారు. రాష్ట్రట ంలో రెడ్ బుక్కుపాలన సాగిస్తున్నారని లోకేష్ రెడ్‌బుక్కు పాలనను రాష్ట్రంలో నేఇ అన్ని నియోజక వర్గాల్లో చేస్తున్నారన్నారు. జగన్ వెంటన మాజీ మంత్రి బుగ్గన, శిల్పా చక్రపానిరెడ్డి శిల్పారవి, ఎమ్మెల్సి రామసుబ్బారెడ్డి, మాజీ యంయల్ఎలు కాటసానిరామిరెడ్డి, గుంగుల నాని, గంగులు ప్రబాకరరెడ్డి యస్వి మోహన్‌రెడ్డి ఎర్రోతుల పాపిరెడ్డి రాంభూపాల్‌రెడ్డి సోచా బ్రహ్మానందరెడ్డి కంగాటి శ్రీదేవి, తదితరులు ఉన్నారు.



## సంక్షేమ పథకాలను ఆదివాసీలు సద్వినియోగం చేసుకోవాలి

: జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా





**కర్నూలు, ఆగస్టు 09, ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ఆదివాసీలు పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, పత్తికొండ శాసనసభ్యులు కెఈ.శ్యామ్ బాబు, కోడుమూరు శాసనసభ్యులు బొగ్గుల దస్తగిరి, పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితారెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో సుమారు 5.53 శాతం ఆదివాసిలు ఉన్నారన్నారు. మన రాష్ట్రంలో 34 తెగల వరకు ఉంటారని, అందులో 11 ప్రత్యేక గిరిజన దుర్బల తెగలు ఉన్నాయన్నారు. గతంలో నేను ఒక మూడు సంవత్సరాల గిరిజన సంక్షేమ శాఖకు డైరెక్టర్ గా ఉండి వీరికి అవసరమైన అన్ని విధాలా సహాయ సహకారాలు అందజేయడం జరిగిందన్నారు. అందులో భాగంగా ఏ రాష్ట్రంలో లేని విధంగా పివిటిజుల సర్వే చేసి డిజిటల్ సర్వే చేసి డిజిటలైజ్ చేయడం జరిగిందని దాని ద్వారా అల్లూరి సీతారామరాజు, మన్యం జిల్లాల్లో ఆదివాసిలకు ఓటు హక్కు కల్పించడం జరిగిందన్నారు. అలాగే ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలను కూడా అందజేయడం జరిగిందన్నారు.

పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితారెడ్డి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 9వ తేదిన నిర్వహించుకునేందుకు 1994లో ఐక్యరాజ్య సమితి తీర్మానం చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ గిరిజన తండాల్లో సరైన రవాణా, వైద్య సదుపాయం లేదన్నారు. పాణ్యం నియోజకవర్గంలో ఉన్న గిరిజన, చెంచు కాలనీల్లో సరైన సౌకర్యాలు లేవని, అదే విధంగా వారికి ఇప్పటికీ వరకు రేషన్, ఆధార్ కార్డు కూడా లేవని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకొని వచ్చారు. పత్తికొండ శాసనసభ్యులు కెఈ.శ్యామ్ బాబు మాట్లాడుతూ గత తెలుగుదేశం ప్రభుత్వ హయంలో పత్తికొండలో ఉన్న 16-18 తాండాల్లో సిసి రోడ్లు, మంచినీటి సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. అంతేకాకుండా జాబ్ మేళాలు కూడా నిర్వహించి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని అందులో ఎక్కువ శాతం గిరిజన విద్యార్థులు ఉండడం చాలా సంతోషంగా ఉందన్నారు. కోడుమూరు శాసన సభ్యులు బొగ్గుల దస్తగిరి మాట్లాడుతూ గిరిజనుల కోసం ఈశాన్య రాష్ట్రాల్లో స్వయంప్రతిపత్తి కల కౌన్సిల్ ను ఏర్పాటు చేసి పరిపాలన కొనసాగించే దిశగా భారత రాజ్యాంగం అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఆదివాసిల్లో ఎంతో మంది వివిధ కళా నైపుణ్యంతో నిష్ణాతులు ఉంటారని వారిని ప్రోత్సహించాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, గిరిజన సంఘాల నేతలు, జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, జ్యోతి ప్రజ్వలన కావించి, గిరిజన సంక్షేమం కోసం పోరాడిన నాయకుల చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. సమావేశంలో ఇంఛార్జి జాయింట్ కలెక్టర్/డిఆర్ఓ కె.మధుసూదన్ రావు, ఇంఛార్జి గిరిజన సంక్షేమ అధికారి రంగలక్ష్మి దేవి, జిల్లా స్థాయి అధికారులు, జాతీయ లంబాడా సంఘం రాష్ట్ర నాయకుడు ఆర్.యోగేష్ నాయక్, లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కైలాష్ నాయక్, గిరిజన సమక్య జాతీయ కార్యదర్శి పి.గోవిందు, ఎరకుల హక్కుల పోరాట సమితి జనరల్ సెక్రెటరీ/జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు ఎరుకల రాజు, గిరిజన విద్యార్థి సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.చంద్రప్ప, అఖిల భారత బంజారా సేవా సంఘం, జిల్లా కార్యదర్శి ఎస్.సోమ్లా నాయక్, జిల్లా జాతీయ గిరిజన సమాఖ్య అధ్యక్షుడు వై.సునీల్ కుమార్, ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రెటరీ ఎస్.రాముడు నాయక్, వెంకటపతి, లోక్నాథ్, జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, గిరిజన సంఘాల నేతలు, విద్యార్థి సంఘ నాయకులు, ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్ అభివృద్ధి - మంత్రి టి.జి భరత్

: జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీని సందర్శన
: పరిశ్రమల శాఖ అధికారులతో మంత్రి సమావేశం



**కర్నూలు, ఆగస్టు 09, ప్రభాతవార్త :**
ఓర్వకల్లు ఇండస్ట్రియల్ హబ్‌లో పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి భరత్ చెప్పారు. పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డితో కలిసి ఆయన ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్‌ను పరిశీలించారు. అంతకుముందు ఎయిర్‌పోర్టు సమీపంలో టిడిపి ప్రభుత్వ హయాంలో సీఎం చంద్రబాబు ఇండస్ట్రియల్ జోన్‌కు శంకుస్థాపన చేసిన ప్రాంతాన్ని మంత్రి పరిశీలించారు. కొందరు దుండగులు శిలాఫలకం ధ్వంసం చేయడాన్ని ఆయన ఖండించారు. ఆ తర్వాత ఇండస్ట్రియల్ జోన్‌కు వెళ్లి అధికారులతో మాట్లాడారు. నీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాల కల్పనపై ఏపీఐఐసీ అధికారులతో చర్చించారు. అనంతరం జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీని సందర్శించి ఫ్యాక్టరీ యాజమాన్యం, ఏపీఐఐసీ అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనంతరం మంత్రి టి.జి భరత్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు సీఎం అవ్వడంతో ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయిన పరిశ్రమలు మళ్లీ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తిగా ఉన్నాయని తెలిపారు. గడిచిన ఐదేళ్లలో విధ్వంసం తప్ప జరిగిందేమీ లేదన్నారు. తమ టిడిపి ప్రభుత్వం అభివృద్ధే మంత్రంగా ముందుకు వెళుతోందని చెప్పారు. ప్రభుత్వం తరుపున ఫ్యాక్టరీకి అందించాల్సిన విద్యుత్, వాటర్, రైల్వే సైడింగ్స్ ఏదీ గత ప్రభుత్వం చేయలేదన్నారు. పారిశ్రామికవేత్తలందరితో చర్చలు జరుపుతున్నామని.. వేల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు వారందరూ ఆసక్తిగా ఉన్నట్లు మంత్రి టి.జి భరత్ తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో ఏపీ నుండి వెళ్లిపోయిన ఓ పరిశ్రమ చెన్నైలో రూ.3 వేల కోట్లతో ప్లాంటును ఇప్పుడు నడుపుతుందని తెలిపారు. మళ్లీ మన రాష్ట్రానికి రావడానికి వాళ్లు ఆసక్తిగా ఉన్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం సైతం ఓర్వకల్లు ఇండస్ట్రియల్ జోన్ లో మౌలిక సదుపాయాల కల్పనకు 1800 కోట్ల రూపాయలు ఇస్తున్నట్లు తెలిపారు. శ్రీసిటీ గ్రీన్ జోన్‌లో ఉందని, ఓర్వకల్లు రెడ్ జోన్‌లో ఉండటంతో ఎలాంటి పరిశ్రమలైనా ఇక్కడ ఏర్పాటు చేయొచ్చన్నారు. ఇలాంటి చోట మౌలిక సదుపాయాలు బాగా కల్పిస్తే ఓర్వకల్లులో పరిశ్రమలు భారీగా ఏర్పాటయ్యేందుకు అవకాశం ఉంటుందన్నారు. అందుకే బెస్ట్ కన్సల్టెన్సీతో మాట్లాడి ఇండస్ట్రియల్ జోన్లో సమస్యలేమైనా ఉంటే గుర్తించి సరిచేసుకుంటామన్నారు. ఇక్కడ నీరు, విద్యుత్, రోడ్డు, రైల్వే లైన్ ఇతర సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. త్వరలోనే కర్నూలు నుండి విజయవాడకు విమాన సర్వీసులు ప్రారంభమవుతాయన్నారు. అనంతరం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ పారిశ్రామిక వాడను అభివృద్ధి చేసేందుకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారని, ఇక్కడ అనేక పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా ఈ గ్రామాలలోని యువతకు ఉద్యోగావకాశాలు కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జయరాజ్ ఇస్పత్ స్టీల్ ఫ్యాక్టరీ ఎండి కొయాంక, కర్నూల్ ఆర్డీవో శేషిరెడ్డి,ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ సోమశేఖర్ రెడ్డి, ఇండస్ట్రీస్ జీఎం మారుతి ప్రసాద్, ఓర్వకల్లు తహసిల్దార్ వెంకటరమణ, ఇండస్ట్రియల్ ఏఈ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్యవివాహాలు నిర్మూలించడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలి



- సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ

**ఆదోని,ఆగస్టు 9,ప్రభాతవార్త**
బాల్యవివాహాలు నిర్మూలించడానికి ప్రతిఒక్కరు కృషి చేయాలని సబ్ కలెక్టర్ శివనారాయణ శర్మ అన్నారు. శుక్రవారం సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్‌లోని తహశీల్దార్లు,ఎంపిడిఓలు,ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు,సిడిపిఓలు,ఎంఈఓలు,పోలీస్ అధికారులతో కలిసి బాల్యవివాహాలు అరికట్టడంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఆదోని డివిజన్ వెనుకబడిన ప్రాంతమైనందున ఇక్కడ పరిస్థితులు భిన్నంగా ఉన్నాయన్నారు. వీటిని అధిగమించేందుకు ప్రతి అధికారి సమర్థవంతగా పనిచేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాలలో బ్యాల వివాహాలపై గ్రామస్థాయిలో విఆర్ఓ,పంచాయతీ సెక్రటరీ,మహిళా పోలీస్,వెల్ఫేర్ అసిస్టెంట్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు గ్రామ సభ ఏర్పాటు చేసుకుని గ్రామంలో తల్లిదండ్రులు,పిల్లలకు చిన్నవయసులో వివాహాలు చేస్తే వారికి జరుగుతున్న ఆరోగ్య,మానసికంగా జరిగే నష్టాల గురించి తెలియజేయాలన్నారు. బాల్యవివాహాలు చేసినా,ప్రోత్సహించినా బాల్యవివాహ నిరోధక చట్టం 2006సెక్షన్ 9,10,11(1) మరియు 13(10) ప్రకారం రెండేళ్ల జైలు శిక్ష లేదా రూ.1లక్ష జరిమానా లేదా రెండూ విధించబడే అవకాశం ఉందన్నారు. తల్లిదండ్రులు వివాహం చేయాలంటే అమ్మాయికి 18ఏళ్లు,అబ్బాయికి 21ఏళ్ల వయసు ఉండాలన్నారు. గ్రామంలో 13సం౹౹ల నుండి 19సం౹౹ల వరకు విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారా లేదా అనే అంశాలపై విద్యాధికారులు, మహిళా పోలీసులు,వెల్ఫేర్ అసిస్టెంట్ మానిటరింగ్ చేయాలన్నారు. బాల్యవివాహాలు జరిపించే కళ్యాణ మండపాలు సీజ్ చేయాలన్నారు. అనంతరం తహశీల్దార్లతో మాట్లాడుతూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎటువంటి అలసత్వం లేకుండ ప్రజలకు మంచిసేవలు అందించాలన్నారు.కార్యాలయపు పరిపాలనాధికారి వసుంధర, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి,డిప్యూటీ డిఈఓ వెంకటరమణరెడ్డి,సిఐ విజయలక్ష్మి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మాండ్ర సమక్షంలో..

: పాములపాడు ఎంపీపీ తెదేపాలో చేరిక



**నందికొట్కూరుటౌన్, అగస్టు 9, ప్రభాతవార్త :**
పాములపాడు మండల ఎంపీపీ తోగూరు వర్జినమ్మ గురువారం నంద్యాల పార్లమెంట్ తెదేపా ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్యల సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పాములపాడు మండల తెదేపా కన్వీనర్ రవీంద్రారెడ్డి, తెదేపా నాయకుడు తిమ్మారెడ్డి, తెదేపా నాయకులతో కలిసి ఎంపీపీ వర్జినమ్మ నందికొట్కూరు మండలంలోని అల్లూరు గ్రామంలో మాండ్ర స్వగ్రామానికి చేరుకుని వారి సమక్షంలో తెదేపాలో చేరారు. మాండ్ర శివానందరెడ్డి నాయకత్వంలో మండల అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు ఈ సందర్భంగా ఎంపీపీ తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు వెంకటేశ్వరరావు, గోవిందు, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుగంగ కాల్వలకు తగ్గిన నీటి విడుదల



**పాములపాడు, ఆగష్టు 9, ప్రభాతవార్తః**
బానకచర్ల క్రాస్ రెగ్యులేటర్ నుంచి తెలుగుగంగ ఉప కాల్వకు 16 వేల క్యూసెక్కుల నుంచి 9 వేల క్యూసెక్కులకు నీటి విడుదల తగ్గించారు. పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటర్ నుండి శ్రీశైలం కుడిగట్టు ప్రధాన కాల్వ ద్వారా బానకచర్ల క్రాస్‌రెగ్యులేటర్ వద్దకు 25 వేల క్యూసెక్కుల నీరు వచ్చిచేరుతుంది. అక్కడి నుండి జిఎన్ఎస్ఎస్ కాల్వకు 10 వేల క్యూసెక్కులు, కెసిసి ఎస్కేప్ చానల్‌కు 6 వేల క్యూసెక్కులు, తెలుగుగంగ ఉప కాల్వలకు 9 వేలు క్యూసెక్కులు నీటిని విడుదల చేస్తున్నారు. ఇదిలా ఉండగా జిఎన్ఎస్ఎస్, కెసిసి ఎస్కేప్ చానల్ కాల్వలకు నీటి విడుదలను పెంచారు.

## కస్తూరినగర్ జిల్లా పరిషత్ స్కూల్ కమిటీ చైర్మన్ ఏకగ్రీవం




**కర్నూలు విద్య, ఆగష్టు 9, ప్రభాతవార్తః** కస్తూరినగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యాకమిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున టి శ్రీనివాసులు చైర్మన్‌గా, లక్ష్మీనరసమ్మ వైస్ చైర్మన్‌గా 13 మంది సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో 29వ డివిజన్ టిడిపి ఇంచార్జీ ఎస్కె శ్రీనివాసరావు, 30వ డివిజన్ ఇంచార్జీ ఈ పుల్లయ్య గౌడ్, వార్డు నాయకులు సి చంద్రమౌళీశ్వర్‌రెడ్డి, టి భాస్కర్‌రెడ్డి, రామకృష్ణ, నాగమద్దిలేటి, జిజి రమేష్‌బాబు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు. కొత్తగా ఎన్నికైనటువంటి విద్యాకమిటీ చైర్మన్ శ్రీనివాసులు మరియు వైస్ చైర్మన్ కమిటీ సభ్యులందరికి పాణ్యం ఎమ్మెల్యే గౌరుచరితారెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు గౌరు వెంకటరెడ్డిలు శుభాకాంక్షలు తెలిపారు. చైర మ్‌న్‌గా ఎన్నికైన శ్రీనివాసులు, కమిటీ సభ్యులు పాఠశాల అభివృద్ధికి తమ వంతు కృషిచేస్తామని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.

# భారత ప్రధాన మంత్రే కీర్తించిన కుటుంబం కోట్ల కుటుంబం

**- కోట్ల కుటుంబం పై విమర్శలు చేసే స్థాయి నీకు లేదు బుగ్గన - టీడీపీ నాయకులు**



**బేతంచెర్ల, ఆగస్టు9, ప్రభాతవార్త:** భారతదేశంలో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ ప్రభుత్వం పై అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు కోట్ల విజయ్‌భాస్కర్‌రెడ్డి తన కేబినెట్‌లో ఉండడం గర్వకారణమని కీర్తించబడిన కుటుంబం కోట్లదని వారి పై విమర్శలు చేసే స్థాయి నీకులేదని మాజీ ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి పై టీడీపీ నాయకులు మండిపడ్డారు. శుక్రవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఇటీవల ప్యాపిలిలో ఎమ్మెల్యే కోట్ల పై చేసిన ఆరోపణల పై వారు స్పందించారు. ఈ సందర్భంగా టీడీపీ నాయకులు యల్ల నాగయ్య, బుగ్గన ప్రసన్నలక్ష్మి, పోలూరు రాఘవరెడ్డి, తిరుమలేష్ చౌదరి, భీమేశ్వరరెడ్డి, షేక్షావలి చౌదరిలు మాట్లాడుతూ కోట్ల కుటుంబం ఎనో ్న ఏళ్లుగా మచ్చలేని కుటుంబంగా పేరొందిందని వారన్నారు. 50ఏళ్లుగా నేను వ్యాపారం చేస్తున్నానని చెబుతున్న నీవు గత ఐదేళ్లల్లో వ్యాపారస్థులను వేధించిన మాట వాస్తవం కాదా అని వారన్నారు. స్వయనా తమ గనుల పైనే కోట్ల రూపాయల జరిమానా విధించినది నిజం కాదా అని వారు ప్రశ్నించారు. అందరు వ్యాపారులు చేసిన విధంగానే తాము వ్యాపార కార్యకలాపాలు నిర్వహించిన కేవలం టార్గెట్ చేసి తమ పై జరిమానాలు విధించిన నీవు ఇప్పుడు కోట్ల కుటుంబం పై విమర్శలు చేయడం తగదన్నారు. ఇక అభివృద్ధి విషయానికొస్తే ఎక్కడ ఏమి చేశావో ఎవరికి ఉపయోగపడుతున్నాయో అందరికి తెలుసునన్నారు. అధికారంలో ఉన్నప్పుడు కమిషన్ల కోసం కా ంట్రాక్టర్లను నీ ఇంటి చుట్టు తిప్పుకున్నది వాస్తవం కాదా అని వారన్నారు. మా ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి సంబంధిత పనులను వేగవంతం చేసేందుకు కాంట్రాక్టర్లతో మాట్లాడడం నిధుల కొరత సమాచారాన్ని తెలుసుకుని వాటిని పూర్తి చేసేందుకు ప్రయత్నిస్తే నీవు విమర్శలు చేస్తావా అన్నారు. అలాగే రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కాకముందే ఇచ్చిన హామీలు, సూపర్‌సిక్స్ వంటి పథకాలు అమలు చేయలేదని ఆరోపిస్తున్న మీరు ఇష్టానుసారంగా రాష్ట్ర ఆస్తులను తాకట్టుపెట్టి లక్షల కోట్లు అప్పు చేసిన విషయాన్ని చూసుకునేందుకే సమయం పడుతుందని వారన్నారు. మీరు అధికారంలో ఉన్నప్పుడు రూ.2వేలు పింఛన్ రూ.3వేలకు పెంచేందుకు ఐదు సంవత్సరాల వ్యవధి పట్టిన విషయం మరిచారా అని వారన్నారు. తమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను తప్పక అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాడని దాని పై మీకు ఎలాంటి సందేహం అక్కర్లేదన్నారు. ఇప్పటికే పింఛన్లను పెంచి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15న తల్లికి వందనం, అన్నా క్యాంటీన్లతోపాటు మరికొన్ని సంక్షేమ పథకాలను ప్రభుత్వం అమలు చేయబోతుందని వారన్నారు. ప్రభుత్వం చిత్తశుద్ధి పై మీకు ఎలాంటి ఆందోళన అవసరంలేదని హితవు పలికారు. కోట్ల కుటుంబం పై మానవత విలువలకు, బంధుత్వానికి పెద్దపీట వేసి పేరు సంపాదించుకుందే తప్ప మీలా డబ్బు మాత్రమే సంపాదించుకుని ప్రజల చేత తిరస్కరించబడలేదని వారన్నారు. ఇప్పటికైనా విషయాన్ని తెలుసుకుని ఆరోపణలు చేయాలని వారు హితవు పలికారు. ఇక మీదట ఇష్టమొచ్చినట్లు ఆరోపణలు చేస్తే అందుకు తగిన విధంగానే ప్రతి స్పందన ఉంటుందని వారు హెచ్చరించారు. వారితోపాటు కౌన్సిలర్లు రామగోపాల్, రామాంజనేయులు, నాయకులు జాకీరుల్లాబేగ్, బుగ్గన ఆనంద్‌రెడ్డి, పిడతల రూబెన్, కె.వి.సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

# ముస్లిం యువకుడిని అకారణంగా హత్య చేసిన వారిని శిక్షించాలి

**హొళగుంద, ఆగస్టు 9, ప్రభాతవార్త :** కారుకు తన సైకిల్ అడ్డంగా పెట్టి తీయలేదనే చిన్న కారణం చేత ఓ ముస్లిం మైనార్టీ యువకుడిని హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని హొళగుంద ముస్లిం మైనార్టీ నాయకులు అబ్దుల్ సుభాన్, డిఎస్ భాషా, జాకీర్, అత్తాఉర్రహిమాన్, మోయిన్, మహబూబ్ భాషా, మాషా అల్లా, వెల్ఫేర్ సొసైటీ మాభాష, ఉమర్, తాహెర్ భాష, అబుబకర్, విలేకరి మహబూబ్ భాషా తదితరులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వారు మాట్లాడుతూ బాపట్ల జిల్లా ఈపురపాలెంలో ముస్లిం మైనార్టీ యువకుడిని హత్య చేయడం చాలా భాదాకరమన్నారు. అకారణంగా హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలన్నారు. అలాగే ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని అందచేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మతపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

# రాజ్యాంగంపై అవగాహనను పెంచుకోవాలి

**మద్దికెర, ఆగస్టు 9, ప్రభాతవార్త**

రాజ్యాంగం పట్ల ప్రతిఒక్కరు అవగాహన పెంచుకోవాలని మాజీ రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ రేలంపాడు వెంకటేశ్వర్లు, బిఎస్ ఫోర్ స్టేట్ ప్రెసిడెంట్ కిషోర్‌కుమార్‌లు అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఎస్‌సి కాలనీ కూడలి నందు భారతీయ సంవిధాన్ సగవురో సంరక్షణ సమృద్ధి దేశవ్యాప్త మహాజన జాగారణ ప్రచారాన్ని చేశారు. రాజ్యాంగం రచన ఏర్పడి కొన్ని ఏడాదులు గడిచినా మనం అవివేకంగా జీవనాన్ని కొనసాగిస్తున్నామన్నారు. దేశ పరిపాలన రాజ్యాంగంపై ఆధారపడి కొనసాగుతుందన్నారు. ఆ రాజ్యాంగాన్ని మరింతగా మనం తెలుసుకుని పరిపాలన సౌలభ్యంలో శాసన శాఖ, కార్యనిర్వాహణ శాఖ, న్యాయశాఖ, పౌరుల హక్కులు, విధులు ఆదేశ సూత్రాల గురించి తెలుసుకుని జీవనం కొనసాగిస్తే చాలా బాగుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో గంధం చంద్ర, పాస్టర్ ప్రతాప్, జనసేన అజయ్, రామకృష్ణ, చిన్న, ఆదం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- సర్పంచ్ చలవాది రంగమ్మ**

**హొళగుంద, ఆగస్టు 9, ప్రభాతవార్త :** ప్రతిఒక్కరు తమ ఇంటి పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ, పంచాయతీ కార్యాదరి ్శ రాజశేఖర్‌గౌడ్‌లు అన్నారు. శుక్రవారం వారు మాట్లాడుతూ వర్షాకాలం అయినందు వలన దోమల బెడద ఎక్కువగా ఉందన్నారు. దోమ కాటు వల్ల డెంగూ ్య, మలేరియా తదితర విష జ్వరాల బారిన పడే అవకాశం ఉందన్నారు. తమ ఇంటి పరిసరాల్లో ఉన్న చెత్తాచెదారాన్ని పంచాయతీ ఆటో, ట్రాక్టర్ల ద్వారా పంచాయతీ సిబ్బంది తీసుకెళ్తారన్నారు. అలాగే గ్రామంలో ప్రజలకు అందించే తాగునీటిలో బ్లీచింగ్ పౌడర్ చల్లి నీటిని సరఫరా చేస్తున్నామన్నారు. గ్రామంలో ఇంకా ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకు రావాలన్నారు. గ్రామ ప్రజలు వేడినీరు తాగాలని సూచించారు. పైప్‌లైన్ లీకేజీలు, వీధిదీపాలు, డ్రైనేజీ సమస్య ఉంటే తమకు తెలియజేయాలన్నారు. అలాగే తేరుబజార్‌లో ఎవ్వరు కూడా చెత్త వేయకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తనయుడు పంపాపతి, వాటర్‌మెన్ రమేష్, భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కలుగోట్లలో వర్షం కోసం నూతినాగమ్మకు పూజలు

**- 101 ఎద్దుల కాండ్లతో నూతినాగమ్మ ఆలయం నుంచి నూతినాగమ్మ కుంట వరకు బోణాలతో ఊరేగింపు**

**- శివాలయంలో అమ్మవారికి అభిషేకం, పూజలు, దస్తగిరయ్య స్వామికి సైతం పూజలు..**

**వెల్దుర్తి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

మండలంలోని కలుగోట్ల గ్రామంలో వర్షం కోసం గ్రామపెద్దల ఆధ్వర్యంలో ప్రజలు, రైతులు గ్రామంలోని నూతినాగమ్మ ఆలయంలో అమ్మవారికి, శివాలయంలో శివునికి శుక్రవారం అభిషేకంతో పూజలు చేశారు. అనంతరం 101 ఎద్దుల కాండ్లతో నూతినాగమ్మ ఆలయం నుంచి బయలుదేరి నూతినాగమ్మ కుంట వరకు బోణాలతో ఊరేగింపు చేసూ ్త చేరుకున్నారు. అక్కడ ఆ కుంట చుట్టూ ఎద్దుల కాండ్ల ప్రదర్శన చేసి పూజల అనంతరం గ్రామానికి చేరుకొని బోణాలను తిరిగి నూతినాగమ్మ ఆలయంలో అమ్మవారికి సమర్పించారు. అదేవిధంగా గ్రామంలోని దర్గాలలో దస్తగిరయ్య స్వామి, ఇతర స్వాములకు సైతం పూజలు చేశారు. దీంతో తమకు వర్షం కురుస్తుందని తమ పెద్దల కాలం నుంచి వానదేవుని కరుణకై ఇలాగే చేస్తామన్నారు.

# శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి వెండి కానుకలు వితరణ

**బనగానపల్లెరూరల్, ఆగస్టు9, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయానికి రాజారాం దంపతులు 414.680 గ్రాముల వెండి బకెట్‌ను తమ వంతు విరాళంగా శుక్రవారం అందజేశారు. అలాగే ముప్పూరి నరేష్ అనే భక్తుడు అమ్మవారికి 0.250 గ్రాముల వెండి వడ్డాణాన్ని బహుకరించారు. దాతలు సమర్పించిన వెండి కానుకలను ఆలయ సిబ్బంది, అర్చకులకు అందజేశారు. వెండి బకెట్ విలువ సుమారు రూ.41,591లు ఉంటుందని అలాగే వడ్డాణం విలువ సుమారు రూ.31వేలు ఉంటుందని ఆలయ అర్చకులు తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు దాతలచే అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేసి అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి తగు విధంగా సత్కరించారు.

# బదిలీపై వెళ్తున్న ఎంపిడిఓకు సన్మానం



**వెల్దుర్తి, ఆగస్టు 9, ప్రభాతవార్త**

సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు అనంతపురం జిల్లా నుంచి వెల్దుర్తి ఎంపిడిఓగా శివశంకరప్ప బదిలీ అయి ఇప్పటివరకు విధులు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. అయితే ఎన్నికల అనంతరం కొత్త ప్రభుత్వం వచ్చాక బదిలీపై వచ్చిన వారంతా తిరిగి వారి సొంత జిల్లాలకు వెళ్లారు. ఈ బదిలీల్లో భాగంగానే వెల్దుర్తి ఎంపిడిఓ శివశంకరప్ప అనంతపురానికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ కారా ్యలయం ఏఓ బి.లలిత, సీనియర్ అసిస్టెంట్ ఎస్‌ఎండి.ఉమైర్ అహ్మద్‌ఆధ్వర్యంలో శుక్రవారం కార్యాలయం సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు ఎంపిడిఓకు శాలువ, పూలమాలలతో సన్మానించి మాట్లాడారు. మృదుస్వభావిగా ఉండే ఎంపిడిఓ అందరితో కలిసిపోయి ప్రజల సమస్యలను తమదైన శైలిలో పరిష్కరించారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ బి.లలిత, సీనియర్ అసిస్టెంట్ ఎస్‌ఎండి.ఉమైర్ అహ్మద్, ఆర్‌డబూ ్ల్యఎస్ ఏఇ మునెయ్య, టైపిస్ట్ కె.సాజిద, సిఓ అరుణజ్యోతి, సునీత, పంచాయతీ కార్యదర్శులు గురుస్వామి, వెంకటేష్ నాయక్, నిర్మల, శ్రీనివాసులు, నరేష్, డిజిటల్ అసిస్టెంట్ నవీన్, సిబ్బంది పర్వేష్‌బాష తదితరులు పాల్గొన్నారు.

# డ్రైడే..ఫ్రైడ్‌లో జిల్లా మలేరియా అధికారి..

**- కోసిగిలో పలువీధుల్లో పర్యటించిన మలేరియా అధికారి..**

**కోసిగి, ఆగస్టు 9, ప్రభాతవార్త :** పరిసరాలు పరిశుభ్రతలో భాగంగా వైద్య, ఆరోగ్యశాఖ నిర్వహిస్తున్న డ్రైడే.ఫ్రైడే కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి చంద్రశేఖర్ పాల్గొని పలు సూచనలు చేసారు. శుక్రవారం జిల్లా జిల్లా అడిషనల్ మలేరియ అధికారి చంద్రశేఖర్, సబ్‌యూనిట్‌అధికారులు నరసింహులు, మంజునాథ్‌లు కోసిగి పిహెచ్‌సిని సందర్శించి రికార్డులను, ల్యాబ్‌లను పరిశీలించారు..



పిహెచ్‌సిలో రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి అందరిని అడిగి తెలుసుకున్నారు..అనంతరం గ్రామంలోని పలు వీధులలో వైద్యసిబ్బందితో కలసి పర్యటించారు..పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే కాచి చల్లార్చిన నీరును మాత్రమే తాగాలని, దోమలు ప్రభలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు..ఇందుకు సంబందించి సాయంత్రం వేళల్లో తలుపులు వేసుకుని వేపాకుతో పొగ పెట్టుకోవాలని, దోమతెరలను వాడి దోమల బారి నుండి కాపాడుకోవాలని సూచించారు..ఈయన వెంట మెడికల్‌అధికారి డాక్టర్ మనోజ్‌కుమార్, ఎంపిహెచ్‌వో శ్రీనివాసులు, సూపర్‌వైజర్లు రాముడు, ఎఎన్‌ఎం మధుమతి, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు..

# వైభవంగా శ్రీ చౌడేశ్వరిదేవికి పల్లకి మహోత్సవం

**బనగానపల్లెరూరల్, ఆగస్టు9, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి ఆలయం నందు శ్రావణమాసం మొదటి శుక్రవారం కావడంతో అమ్మవారికి శాస్త్రోక్తంగా మరియు వైభవోపేతంగా పల్లకి మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ మేరకు వేకువజామున్నే అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలను ఆలయ అర్చకులు నిర్వహించారు. తదనంతరం సాయంకాలం అమ్మవారి ఉత్సవమూర్తిని అందంగా అలంకరించి పల్లకి నందు కూర్చుండజేసి విశేష పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో అమ్మవారికి పల్లకి సేవను నిర్వహించారు. అనంతరం అక్కడికి వచ్చిన భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు బారికేడ్లను వితరణ చేసిన మహా సిమెంట్ ప్రతినిధులు

**ఆదోనిటౌన్, ఆగస్టు09, ప్రభాతవార్త;** మహా సిమెంట్ (శ్రీ జయ జ్యోతి సిమెంట్స్) వారు శుక్రవారం ఆదోని ట్రాఫిక్ పోలీసు స్టేషన్‌కు 16 బారికేడ్లను మహా సిమెంట్ రీజనల్ మేనేజర్ భీమేశ్వరరావు ఆధ్వర్యంలో అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహా సిమెంట్ కంపెనీ లాభాలబాటలో నడుస్తోందన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుందన్నారు. ఇదులో భాగంగా ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు తమ కంపెనీ తరపున 16 బారికేడ్లను అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మహా సిమెంట్ టెక్నికల్ ఆఫీసర్ బలిజ శ్రీధర్, సేల్స్ ఆఫీసర్ కృష్ణారెడ్డి ఉన్నారు.

# పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత

**-ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీనివాసరెడ్డి**

**వెలుగోడు, ఆగస్టు 9, ప్రభాతవార్తః** చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం వెలుగోడు పట్టణ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పూర్వవిద్యార్థుల సంఘం అధ్వర్యంలో ఏర్పాటుచేసిన రఘు రాముడు గార్డెన్‌లో ఆయన మొక్కలు నాటాడు. ప్రతి ఒక్కరు తమ జీవిత కాలంలో కనీసం ఐదు మొక్కలనైనా నాటి వాటిని పరిరక్షించినట్లయితే పర్యావరణాన్ని కాపాడినవారమవుతామన్నారు. పచ్చని చెట్లు మానవాళికి స్వచ్ఛమైన ఆక్సిజన్ ఇవ్వడమే కాక వర్షాలు కురువడానికి ప్రముఖ పాత్ర వహిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రామలింగారెడ్డి, జయరామిరెడ్డి, సుల్తాన్ మోహిద్దిన్, నర్సురుల్లా ఖాన్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసులు, టి మురళీ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నాయకుల మాటాలు హస్యస్పదం ఎంపిపి కేశన్న

**ఎమ్మిగనూరు, ఆగస్ట్09 ప్రభాతవార్త:**

ఎమ్మిగనూరు మండల పరిధిలోని వైసిపి నాయకులుపై దాడులు చేసి వీటిపై టిడిపి నాయకులు మాట్లాడడం హస్యస ్పదంగా ఉందని మండల ఎంపిపి కేశన్న అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఓ కార్యలయం నందు విలేకర్ల సమావేశాని ఏర్పటుచేయగా సమావేశంలో ఎంపిపి మాట్లాడుతూ మల్కాపురం గ్రామాంలో ముగ్గురు అన్నదముల విషయం కరెక్ట్ కాని వారి ఇరువురి సమస్యలు చిన్నసమస్యలు వారికి నేను కూడా తెలపడం జరిగిందన్నారు. 60 సంవత్సరాల నుండి ఉన్నదారిలో రాళ్లను తోలిగించి వెళ్లుతున్న ఇంటికి తిరిగి వెళ్లుతున్న వారిపైన రాళ్ల దాడిచేయడం అన్నదముల మద్య గోడవులు ఎంతవరకు సమాజసంన్నారు. వైసీపి పెద్దలు బూట్టారేణుక గారు మాట్లాలడినప్పుడు కూడా టిడిపి పెద్దలు గోడవులు లేకుండా సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారని వాటిని ఎదో వైసిపి వాళ్లు అన్నారని వారు అన్నాడం మంచి పద్ధతి కాదని గతంలో కూడా మా పార్టీలో అధికారంలో ఉన్న మేము ఎలాంటి గోడవలకు పోలేదని అన్ని సమస్యలును స్థానిక పెద్దల దగ్గర చేసుకోన్నామని ఇలాంటి బెదిరింపులకు పాల్పుడింతే వారికి మేము కూడా తగిని బుద్ధిచెబుతామన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచులు లక్ష్మన్న, రంగసా ్వమి, వెంకట్రామిరెడ్డి, వెంకెప్ప, మాధవ, మల్లిఖార్జున్న, రాముడు, వెంకటేశ్వర్లు, లక్ష్మినారయణ, కుమార్‌లు, తదితర వైసిపి నాయకులు పాల్గోన్నారు.

# వ్యవసాయ రంగం నుండి కార్పొరేట్ శక్తులను తరిమికొడతాం

**బేతంచెర్ల, ఆగస్టు9, ప్రభాతవార్త:** దేశంలో వ్యవసాయ రంగం పట్ల కార్పొరేట్ వ్యవస్థలను క్విట్ కార్పొరేట్ ఉద్యమం ద్వారా తరిమికొడతామని సీపీఐ, సీపీఎం నాయకులు అన్నారు. కేంద్ర, రైతు కార్మిక సంఘాల పిలుపు మేరకు శుక్రవారం వామపక్ష పార్టీలు, వాటి అనుబంధ కార్మిక సంఘాల ప్రతినిధులు పాతబస్టాండ్‌లో క్విట్ కార్పొరేట్ అనే నినాదంతో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బరాయుడు, సీపీఐ, సీపీఎం మండల కార్యదర్శులు భార్గవ్, మధుశేఖర్‌లు మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి దేశ విముక్తి కోసం 1942 ఆగస్టు 9న క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభమై ఈ దేశం నుండి ఆంగ్లేయులను తరిమికొట్టినట్లే వ్యవసాయ రంగం నుండి కార్పొరేట్ పెత్తనాన్ని క్విట్ కార్పొరేట్ ఉద్యమం ద్వారా తరిమికొడతామని వారన్నారు. దీని పై ఎలాంటి ఉద్యమాలకైనా తాము సిద్ధమేనని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. దేశానికి వ్యవసాయ రంగం వెన్నముకలా ఉన్నప్పటికి పాలకులు ఆ రంగాన్ని కుదేలు చేసేందుకు కార్పొరేట్ వ్యవస్థ జోక్యం చేసుకునేలా సహకరించడం తగదన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దీని పై స్పందించి కార్పొరేట్ వ్యవస్థ కబంద హస్తాల నుండి వ్యవసాయ రంగానికి విముక్తి కలి ్పంచకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వ కార్యాలయమైనా పోస్టాఫీస్‌కు ర్యాలీగా చేరుకుని పోస్ట్‌మాస్టర్ నరసింహులుకు డిమాండ్ పత్రాన్ని అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో కార్మిక సంఘాల నాయకులు తిరుమలేష్, కిష్టన్న, రాంమోహన్, రామచంద్రుడు, ఉదయ్, గోపాల్, కిరణ్, అధిక సంఖ్యలో కార్మిక సంఘాల నాయకులు, వామపక్షాల నాయకులు పాల్గొన్నారు.

# వివర్స్ కాలనీ విద్యకమిటి చైర్మన్ గర్జప్ప

**ఎమ్మిగనూరుక్రైం, ఆగస్ట్09 ప్రభాతవార్త:**

పట్టణంలోని వీవర్స్ కాలనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా కమిటి చైర్మన్‌గా బొడబండ గ్రామానికి చెందిన అబ్బిలి కురవ గర్జప్ప, వైస్ చెర్మన్‌గా బనవాసి గ్రామానికి చెందిన కురువ సుజాత ఎన్నికయ్యారు. ఈసందర్బంగా ఎన్నికైన గర్జప్ప, సుజాతలు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తమ వంతుగా కృషి చేస్తామన్నారు. తమపై నమ్మకం ఉంచి ఎన్నిక చేసిన ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాములన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి కన్వీనర్ పార్లపల్లి మల్లికార్జున, ఉపాధ్యక్షులు అయ్యలప్ప, మండల తెలుగు యువత అధ్యక్షుడు సురేష్ చౌదరి, చెన్నాపురం నాగరాజు, మసిదుపురం రఘు, బోడబండ పైరాజ్యం వెంకటరాముడు, ఆంజనేయ, ఈరన్న, వీరనాగప్ప, నరసింహులు పాల్గోన్నారు.

# ఆర్డీటి ఆధ్వరంలో బాలికలకు క్రీడా పోటిలు

**ఎమ్మిగనూరు క్రైం, ఆగస్ట్09 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక ప్రభుత్వ బాలుర పాఠశాల నందు ఆర్డీటి ఆధ్వర్యంలో బాలికలకు క్రీడా పోటిలను నిమోజకవర్గ స్థాయిలో నిర్వహించారని బాలికలు అండర్ 14,16 వారు పోటిలో పాల్గోన్నారని వారి ప్రతిభను క్రీడా ఉపాధ్యాయుల చేత ఎంపిక చేయడం జరిగిందని గెలుపోందిన వారిలో 14లో లాంగ్ జంప్‌లో పవిత్ర, షాట్‌పుట్‌లో ఆర ్చన, రన్నింగ్‌లో



షాలినా, అండర్ 16లో రన్నింగ్ ఇందు, లక్ష్మి, లాంగ్‌జంప్‌లో లక్ష్మి, షాట్‌పుట్‌లో కీర్తన్నలు గెలుపోందిరని వారికి ఆర్డీటి ఆధ్వరయ ంలో మెడల్స్‌ను బహుకరించారని ఈకార్యక్రమానికి ముఖ్యతిదిగా అడిషనల్ డైరెక్టర్ సరస్వతి చేతుల మీదుగా వారికి ఇచ్చారు. ఈసందర్బంగా డైరెక్టర్ మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడాలో బాలికలు రాణించాలని అన్నారు. అనంతరము గెలుపోందిన క్రీడాకారులుకు అనంతపురంలో జరిగే సెంట్రల్ లెవెల్‌లో పాల్గోంటారన్నారు. ఈకార్యక్రమంలో ప్రధాన ఉపాద్యాయులు చిత్రలేక, ఎటిఎల్ నాగసుదర్శన్‌రెడ్డి, పిడి పియిటి, ఆర్డిటి సిబ్బంది పాల్గోన్నారు.

# డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన టీడీపీ గూండాలను శిక్షించాలి

**- వైసీపీ నాయకుల డిమాండ్**

**ఆదోనిలీగల్, ఆగస్టు09, ప్రభాతవార్త;** విజయవాడలో భారత రాజ్యాంగ నిర్మాత డా.బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేసిన టీడీపీ గూండాలను శిక్షించాలని వైసీపీ పట్టణ అధ్యక్షుడు బి.దేవా, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం వారు మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు విజయవాడలో గత గురువారం రాత్రి టీడీపీ గూండాలు బి.ఆర్.అంబేడ్కర్ విగ్రహంను ధ్వంసం చేయడానికి ప్రయత్నించడం పట్ల నిరసన తెలియజేశారు. స్థానిక అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకుని ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి లోకేష్ రెడ్ బుక్ పాలన నడుసు ందన్నారు. ఎక్కడ చూసినా ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ ప్రజల మీద దాడులు చేస్తూ వైసీపీ నేతలను చంపుతూ రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. భారతదేశం కోసం రాజ్యాంగాన్ని తయారు చేసిన డా.బి.ఆర్.అంబేడ్కర్ లాంటి గొప్ప వ్యక్తి విగ్రహాన్ని ధ్వంసం చేసేందుకు పూనుకోవడం సిగ్గుచేటన్నారు. ఇందుకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యం ్రమంలో కౌన్సిలర్ చలపతి, భాస్కర్, మహ్మత్తుస్వామి, ఫయాజ్, సిద్ధ, మల్లికార్జున, తాయన్న, నల్లారెడ్డి, ఆనం వేణు, రామకృష్ణ, రమేష్, ఈరన్న, రైల్వే ఈరన్న, నాగరాజు, గంగాధర్, కోదండ, నరేష , రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కొలనుభారతి క్షేత్రంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు

**కొత్తపల్లి, ఆగష్టు 9, ప్రభాతవార్తః** రాష్ట్రంలో ఏకైక సరస్వతి ఆలయంగా పేరు గాంచిన మండలంలోని కొలను భారతి క్షేత్రంలో సరస్వతి అమ్మవారికి శుక్రవారం ఆలయ అర్చకులు ప్రతే ్యక పూజలు నిర్వహించారు. అమ్మవారికి చారఘోషిణి నదిజలాలతో జలాభిషేకం, కుంకుమార్చన,



పుష్పార్చన, మంగళహారతి వంటి ప్రతే ్యక పూజలు నిర్వహించి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు సుదూర ప్రాంతాల నుండి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం సప్తశివాలయాలను దర్శించుకొని చిన్నారులకు వారి తల్లిదండ్రులు ఆలయ అర్చకుల సమక్షంలో బీజాక్షరాలు దిద్దించి 24 మంది చిన్నారులకు అక్షరాభ్యాసకార్యక్రమం నిర్వహించారు.

# వైభవంగా విగ్రహాల ప్రతిష్ట

**దేవనకొండ, ఆగస్టు 9, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన దేవనకొండలో నూతనంగా నిర్మించిన చెన్నకేశవ వెంకటేశ్వరస్వామి, ఆంజనేయస్వామి దేవాలయాల్లో ఆయా స్వాముల విగ్రహాల ప్రతిష్ట, గ్రామ ఊరివాకిలి, వడ్డే వీధి, ప్రధాన రహదారి వద్ద వేద పండితుల మంత్రోచ్చరణల మద్య గ్రామ ప్రజల ఆద్వర్యంలో వైభవంగా జరిగాయి. ఈ వేడుకల సందర్బంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.



ఆడబిడ్డలు ఒడిబియాలు వేసుకుని ఆయా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో భక్తాదులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పంటల వివరాలను నమోదు చేయించుకోవాలి

**నంద్యాల టెక్కె, 09 ఆగష్టు, ప్రభాతవార్త:** రైతులు తాము వేసిన పంటల వివరాలను వీఏఏ, వీహెచ్ఏల ద్వారా ఈ-పంటలో తప్పక నమోదు చేయించుకోవాలని నంద్యాల మండల వ్యవసాయాధికారి ఇ.ప్రసాదరావు తెలిపారు. నంద్యాల మండల పరిధిలోని పుసులూరు, కానాల గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాలలో శుక్రవారం ఖరీఫ్ కాలానికి సంబంధించి ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈసందర్భంగా ఏఓ మాట్లాడుతూ ఈ-పంటలో నమోదు చేసుకున్న ప ంట వివరాలను బట్టి ప్రభుత్వం ద్వారా వచ్చే పంట నష్టం, భీమా, మద్దతుధరపై పంట కొనుగోలు జరుగుతాయని కావున రైతులు తప్పక ఈ-పంటలో నమోదు చేయించుకోవాలని తెలిపారు. అలాగే పంట నమోదు వాస్తవ సాగుదారుడి పేరు మీద నమోదు చేయాలని, సెప్టెంబరు 15లోగా వందశాతం పంట నమోదు పూర్తి చేయాలని వీఏఏ, వీహెచ్ఏలను ఏఓ ప్రసాదరావు ఆదేశించారు.

# కార్పొరేట్ శక్తులను బహిష్కరిద్దాం..

**పత్తికొండ, ఆగస్టు 9, ప్రభాతవార్త**

కార్పొరేట్ శక్తులను బహిష్కరించి, వ్యవసాయ రంగాన్ని కాపాడుకుందాం అని ఏపి రైతు సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు పి రామచంద్రయ్య పేర్కొన్నారు. అఖిలపక్ష కార్మిక సంఘాలు, రైతు సంఘాల సమన్వయ కమిటీ పిలుపు మేరకు శుక్రవారం ఏపి రైతు సంఘం, ఏఐటియుసి ఆధ్వర్యంలో ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ పాలనలో వ్యవసాయ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని, రైతుల ఆత్మహత్యలు నివారించడంలో మోడీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాజాసాహెబ్, నియోజకవర్గ గౌరవ అధ్యక్షులు కారన్న, డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గురుదాస్, ఏఐటియుసి నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, రైతుసంఘం, ఏఐటియుసి నాయకులు గిడ్డయ్యగౌడ్, మద్దిలేటి, సిద్దు, నాగిరెడ్డి, పులికొండ, జయమ్మ, సుంకమ్మ, రంగమ్మ, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

# రసవత్తరంగా విద్యాకమిటీ చైర్మన్ ఎన్నికలు


**ఆదోని రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఇస్వి గ్రామంలో శుక్రవారం విద్యాకమిటీ చైర్మన్ ఎన్నికలు రసవత్తరంగా జరిగాయి. ఈ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థిని విద్యాకమిటీ చైర్మన్‌గా వీరేష్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా విద్యాకమిటీ చైర్మన్ వీరేష్ విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపి పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

# భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి

**ఆదోని రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** శ్రీ రణమండల ఆంజనేయస్వామి శ్రావణమాస ఉత్సవాలను విజయవంతం చేయాలని తహశీల్దార్ శివరాముడు అన్నారు. ఎమ్మెల్యే పార్థసారథి సూచనల మేరకు శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో పట్టణంలో శ్రీ రణమండల ఆంజనేయస్వామి శ్రావణమాస ఉత్సవాల ఏర్పాట్లకు సంబంధించి మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులు ఎంతో నిష్టగా జరుపుకునే శ్రావణమాస ఉత్సవాలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ కొండపై వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, విద్యుత్, మొబైల్ టాయిలెట్స్, పార్కింగ్ మొదలగు సదుపాయాలు ఏర్పాటు చేసి విజయవంతం చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండల సర్వేయర్ రమణ, పంచాయతీ రాజ్, మున్సిపల్, ఆర్‌డబ్ల్యుఎస్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిలో చేరిన పెద్దహరివాణం వైసిపి నాయకులు

**ఆదోని అర్బన్, ఆగస్టు 9, ప్రభాతవార్త :** పెద్దహరివాణం గ్రామ వైసిపి నాయకులు భారతీయ జనతా పార్టీలో చేరారు. శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి సమక్షంలో బిజెపి అసెంబ్లీ కోకన్వీనర్ నాగరాజుగౌడ్, బిజెపి మండల ఉపాధ్యక్షులు రంగనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్దహరివాణం గ్రామ వైసిపి నాయకులు, మాజీ డబ్ల్యుడిసి



చైర్మన్ కోటికి సంతోష్ బిజెపిలో చేరారు. వీరితోపాటు గ్రామానికి సంబంధించిన వైసిపి నాయకులు 30కుటుంబాలు బిజెపిలో చేరారు. ఎమ్మెల్యే పార్థసారథితోనే ఆదోని నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. బిజెపి ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు తెలిపారు. పార్టీలో చేరిన వారికి ఎమ్మెల్యే పార్థసారథి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో కోటికి వసంత, రాజాపూజారి, గర్జప్ప, కోటరీ, గర్జప్ప, కలేమాన్ వీరేష్, లింగప్ప, గర్జప్ప, బుడిగెహాలనప్ప, గాడి కాలింగ, కటిక యువరాజు మరికొంతమంది వున్నారు.

# లక్ష్మీచౌదరిపై చర్యలు తీసుకోవాలి

**- బాధితులకు న్యాయం చేయాలి**

**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 9, ప్రభాతవార్తః** కల్లూరు మండలం వీకర్ సెక్షన్‌కాలనీ సర్వే నం.371/డి, 371/3డి భూమిపై అధికారులు సర్వే చేయించాలని, పేదల ఇళ్లను కూల్చిన లక్ష్మీచౌదరిపై చర్యలు తీసుకోని బాధితులకు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి నగర అద్యక్షులు పాముల కుమార్ పేర్కొన్నారు. ఈమేరకు శుక్రవారం బాధితులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈసందర్భంగా పాముల కుమార్ మాట్లాడుతూ సర్వే నం.371/డి, 371/3డి భూమిలో దళితులు అప్పటి అధికారుల సహకారంతో 30 సంవత ్సరాలుగా నివాసం ఏర్పాటుచేసుకొని జీవిస్తున్నట్లు చెప్పారు అయితే 2024 జనవరి నుండి గుంతకల్లుకు చెందిన లక్ష్మీచౌదరి, సిహెచ్ బాలయ్యలు స్థానిక ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తు భూమి కబ్జా చేసేందుకు కుట్రలు చేయడం జరుగుతుందన్నారు. పలుమార్లు కల్లూరు తహశీల్దార్ మునివేలుకు సైతం ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదన్నారు. ఈనేపథ్యంతో లక్ష్మీచౌదరి సిహెచ్ బాలయ్యలు దౌర్జన్యంగా కొంతమంది రౌడీమూకలతో కలిసి జేసిబి సహాయంతో గుడిసెలను తొలగించడం హేయమైన చర్య అని ఖండించారు. బాధితులు రంగా, ఈదన్నలు మాట్లాడుతూ ఈసమస్యపై ఇదివరకే గత కలెక్టరుకు విన్నవించినట్లు చెప్పారు. కావునా ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు, ప్రభుత్వ నిషేదిత స్థలం కబ్జాకు ప్రయత్నం చేస్తున్న లక్ష్మీచౌదరి కుటుంబ సభ్యులపై చర్యలు తీసుకోవాలని బాధితులకు న్యాయం చేయాలని బాధితులు కోరారు.

# సిద్దాపురం చెరువుకట్టపై కొనసాగుతున్న అభివృద్ధి పనులు

: పనులను పర్యవేక్షణ చేసిన మండల అధ్యక్షులు శివప్రసాద్‌రెడ్డి
: టిడిపి యువ నాయకుడు మహనంది రాజేంద్రారెడ్డి
: ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో రైతులకు సాగునీరు





**ఆత్మకూరు, ఆగష్టు09, ప్రభాతవార్త:** గడిచిన వైసిపి ఐదు సంవత్సరాల పరిపాలనలో సిద్దాపురం లిఫ్టు ఇరిగేషన్ ద్వారా రైతులకు సాగునీరు అందించేందుకు ఆ ప్రభుత్వం విఫలమైందని టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్‌రెడ్డి, టిడిపి సీనియర్ యువ నాయకులు మహనంది రాజేంద్రారెడ్డి, వెంకటాపురం గ్రామ నాయకులు ఈశ్వర్‌రెడ్డి, ఎస్ఎన్ తాండ టిడిపి నాయకులు స్వామిరెడ్డిలు తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని సిద్దాపురం చెరువు కట్టపై శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి సహకారంతో ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలు తొలగించే విదంగా అభివృద్ధి పనులు కొనసాగించడం జరిగిందని అన్నారు. చెరువు కట్టపై గుంతలు, గుంతలుగా ఉన్న వాటిపై మట్టి పనులను ప్రారంభించారు. మండలంలో రైతులకు సాగునీరు రెండు కారుల పంటలకు అందించే విదంగా టిడిపి ప్రభుత్వం ముందుకు వెళ్తొందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రైతన్నల శ్రేయోస్సు కోసం ఎన్నో ప్రాజెక్టులు నిర్మించి సాగునీరు అందించే విదంగా కృషి చేశారని తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గంలో ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి గత టిడిపి ప్రభుత్వంలో సిద్దాపురం లిఫ్టు ఇరిగేషన్ పనులను పూర్తి చేసి రైతన్నలకు రెండు కారుల పంటలకు సాగునీరు అందించే విదంగా శ్రీకారం చుట్టారని వివరించారు. మళ్లీ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చాక బుడ్డా వెంగళరెడ్డి సిద్దాపురం చెరువు అదవిల తలపిస్తుండడంతో రైతన్నల శ్రేయోస్సు కోరి గత మూడు రోజుల నుంచి ముమ్మరంగా సిద్దాపురం చెరువు కట్టపై అభివృద్ది పనులను కొనసాగించడం ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ నాయకులు నాగేశ్వరరావు, ఎస్తేరయ్య, బద్దు నాయక్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన బన్నూరు చంద్రారెడ్డి



**మిడుతూరు, ఆగస్టు09, ప్రభాతవార్త;** మిడుతూరు మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసులను టీడీపీ నాయకులు బన్నూరు చంద్రారెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్‌కు శాలువా కప్పి పూలబొకేను అందజేశారు. మండలంలో రెవెన్యూ పనుల్లో జాప్యం లేకుండా పూర్తి చేయాలని బన్నూరు చంద్రారెడ్డి తహసీల్దార్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బన్నూరు రవికుమార్‌రెడ్డి, బన్నూరు పార్థసారథిరెడ్డి, కనకమయ్య, ఆరవేటి రమేష్‌లు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు ఉచిత టైలరింగ్ శిక్షణ

**ఆదోని రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త**

నిరుద్యోగ యువకులకు 30రోజుల పాటు మెన్స్ టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు సంస్థ డైరెక్టర్ కె పుష్పక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కెనరా బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ ఆద్వర్యంలో కర్నూలు, నంద్యాల జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో రేషన్ కార్డు కలిగిన నిరుద్యోగ యువకులకు మెన్స్ టైలరింగ్‌లో 30రోజుల పాటు ఉచిత శిక్షణ ఇస్తామన్నారు. శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్, భోజన వసతి కల్పించబడునన్నారు. 18సం॥ల నుండి 45సం॥ల లోపు వయసు, చదవడం, రాయడం వచ్చి ఉన్న వారు అర్హులన్నారు. ఆసక్తి ఉన్న వారు ఆధార్, రేషన్, విద్యార్హత జిరాక్స్, 6-పాస్‌ఫోటోస్, బ్యాంక్ పాస్‌పుస్తకం జిరాక్స్ కాపీలు తీసుకుని సంస్థ యందు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

## తైక్వాండో రాష్ట్రస్థాయి పోటీలో గెలుపొందిన క్రీడాకారులకు అభినందనలు

: క్రీడాకారులను అన్ని విదాలుగా అభివృద్ధి చేస్తా
: శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి



**ఆత్మకూరు, ఆగష్టు09, ప్రభాతవార్త:** తైక్వాండో రాష్ట్ర స్థాయి పోటీలలో గెలుపొందిన క్రీడాకారులకు శ్రీశైలం నియోజకవర్గం ఎంఎల్‌ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి ప్రత్యేకాభినందనలు తెలియజేశారు. గెలుపొందిన క్రీడాకారులకు ఆయన చేతుల మీదుగా ప్రశంస పత్రాలు, మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఏ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులుగా ఎదగాలని తెలిపారు. తైక్వాండో శిక్షణ వలన తమకు తాము రక్షణ కల్పించుకోని ప్రతి ఒక్కరు బాల్య దశ నుంచి తైక్వాండో నేర్చుకోవాలని తెలిపారు. యువత చదవుతో పాటు క్రీడలో అన్ని రంగాలో ముందుండాలని తెలిపారు. శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు పట్టణం క్రీడాకారులకు పుట్టినిలు లాంటిందని వివరించారు. క్రీడాకారుల అభివృద్ధి కోసం పాటు పడే విదంగా ముందుంటానని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత శ్రీశైలం నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి పస్పిల్‌మున్నా, అంజుమాన్ ఖబరస్తాన్ చైర్మన్ మోమిన్ ఇబ్రహీం కలిలుల్లా, స్పోర్ట్స్‌క్లబ్ సహయ కార్యదర్శి అసిఫ్‌బేగ్, తైక్వాండో శిక్షకులు ఖాజా, సామన్న, ముర్తుజావలి, తదితరులు పాల్గొన్నారు.

## కురువ పార్వతి ఆత్మహత్యపై పూర్తి విచారణ జరిపి నింధితులను కఠినంగా శిక్షించాలి

– జాతీయ సంగొల్లి రాయన్న సేన ఆలూరు తాలుక అధ్యక్షులు పరసాల ఉమేష్

**ఆలూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త**

కర్నూలు జిల్లా మంత్రాలయం నియోజకవర్గంలోని మాధవరం మండలం లచ్చుమర్రి గ్రామ సమీపంలో ఉన్న మోడల్‌స్కూల్‌లో బాలికల హాస్టల్‌లో సుంకేశ్వరి గ్రామానికి చెందిన 10వ తరగతి చదువుతున్న కురువ పార్వతి ఆత్మహత్యకు కారకులైన వారిని గుర్తించి కఠినంగా శిక్షించాలని జాతీయ సంగొల్లి రాయన్న సేన ఆలూరు తాలుక అధ్యక్షులు పరసాల ఉమేష్, ఆలూరు తాలుక ప్రధాన కార్యదర్శి మంజునాథ గౌడ్, హాలహర్వి మండల ప్రధాన కార్యదర్శి కురువ తిప్పయ్యస్వామిలు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు ఆలూరులో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ విద్యార్థిని ఆత్మహత్య చేసుకుందా లేదా ఎవరైనా హత్య చేశారా అన్న కోణంలో అధికారులు విచారణ చేపట్టాలన్నారు. విచారణలో దోషులుగా తెలిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించాలన్నారు. విద్యార్థి పార్వతి కుటుంబానికి రూ.25లక్షలు పరిహారం ఇవ్వాలని అలాగే కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## ఆత్మకూరు డిఎస్పీ రామాంజినాయక్‌కు మార్యదపూర్వకంగా అభినందనలు

**ఆత్మకూరు, ఆగష్టు09, ప్రభాతవార్త:** పోలీసుశాఖలో సాదారణ బదిలీలలో భాగంగా గత వారం రోజుల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన బదిలీలలో ఆత్మకూరు పోలీసు సబ్ డివిజన్ అధికారిగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన డిఎస్పీ రామాంజినాయక్‌ను టిడిపి పట్టణ అధ్యక్షులు జట్టి వేణుగోపాల్, పట్టణ ప్రధాన కార్యదర్శి అబ్దులాపురం బాష కార్యాలయంలో పూల పుష్పంతో మర్యాద పూర్వకంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ టిడిపి పరిపాలనలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా పోలీసుశాఖలో మంచి పరిపాలన కొనసాగించే విదంగా ముందుకు వెళ్లాలని అన్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో అత్యధికంగా బడుగు, బలహీన వర్గాలతో పాటు సామాజిక వర్గాలు ఉన్నాయని గుర్తు చేశారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి పిర్యాదు దారుని గౌరవంగా సమస్యలు పరిష్కరిస్తామని డిఎస్పీ భరోసా కల్పించడం జరిగిందన్నారు. ఏవైన సమస్యలుంటే తమ దృష్టికి తీసుకోని వస్తే వెంటనే పరిష్కర మార్గం చూపిస్తామని డిఎస్పీ రామాంజినాయక్ పేర్కొన్నట్లు వివరించారు.

## 12 నుంచి మండల వార్షిక ప్రణాళికపై శిక్షణా కార్యక్రమం

**వెలుగోడు, ఆగష్టు 9, ప్రభాతవార్త:** ఈనెల 12 నుంచి 14వ తేది వరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనం నందు పంచాయితీరాజ్ సంస్థల ప్రజాప్రతినిధులకు, అదికారులకు వార్షిక ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏఓ ఉమర్ శుక్రవారం తెలిపారు. శిక్షణా కార్యక్రమానికి సర్పంచ్‌లు, పంచాయితీ కార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. పారిశుద్ధ్యం, జిపిడిపి, వీధి దీపాలు, సంపద తయారీ కేంద్రాలు వంటి అంశాలపై శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యేవారు. అధార్ జిరాక్స్ పత్రం, అధార్‌కు ఫోన్ నం.లింక్ అయిన ఫోన్‌ను అందుబాటులో ఉంచాలని తెలిపారు.

## నూతన తహసీల్దార్‌గా బి.విద్యాసాగర్ బాధ్యతలు



**గడివేముల, ఆగస్టు09, ప్రభాతవార్త;** గడివేముల మండల నూతన తహసీల్దార్‌గా బి.విద్యాసాగర్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా గడివేముల తహసీల్దార్‌గా నియమితులయ్యారు. గతంలో ఈయన డోన్ తహసీల్దార్‌గా పనిచేశారని, ఎన్నికల విధుల్లో భాగంగా ప్రొద్దుటూరులో పనిచేసి గడివేములకు బదిలీ అయ్యారు. తహసీల్దార్ స్వస్థలం బనగానపల్లె కాగా, ఆయనకు రెవెన్యూ సిబ్బంది, డిప్యూటీ తహసీల్దార్ గురునాథం పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. మండలవ్యాప్తంగా రెవెన్యూ పరమైన సమస్యలను పరిష్కరించేందుకు తనవంతుగా కృషి చేస్తానని తహసీల్దార్ తెలిపారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ గురునాథం, ఆర్ఐ ఎల్లసుబ్బయ్య, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## లక్ష్మాపురం ఎంపియుపి పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి సుభాన్

**పగిడ్యాల, ఆగస్టు 9, ప్రభాతవార్త**

పగిడ్యాల మండలం లక్ష్మాపురం ప్రాథమికోన్నత పాఠశాలను (తెలుగు) మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ శుక్రవారం తనిఖీ చేశారు. పాఠశాల రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ప్రాథమికోన్నత పాఠశాల (ఉర్దు) పాఠశాలను తనిఖీ చేశారు. ఈనేపథ్యంలో మధ్యాహ్నభోజన పథకం పరిశీలించారు. విద్యార్థులకు మెను ప్రకారం పౌష్టికాహారం అందించాలనీ మధ్యాహ్నం భోజన నిర్వాహకులను ఆదేశించారు. ఈనేపథ్యంలో అంగన్వాడీ కేంద్రాన్ని మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్ పాల్గొన్నారు.

**ఆదేశాలురాగానే కోరంలేక ఆగిపోయిన పాఠశాలల యాజమాన్య కమిటీ ఎన్నిలను నిర్వహిస్తాం :** అనివన్యకారణాలవల్ల కోరంలేకుండా ఆగిపోయిన పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నిలను ప్రభుత్వ ఆదేశాలు రాగానే నిర్వహించడం జరుగుతుందనీ, మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ తెలిపారు. పగిడాయల గ్రామపంచాయతీ పరిధిలోని ఆంజనేయనగర్ ప్రాథమిక పాఠశాలలో ఒకే ఒక విద్యార్థిని ఉన్నందున పాఠశాల యాజమాన్య కమిటీ ఎన్నికలు నిర్వహించలేదనీ, అదేవిధంగా కోరంలేనందున ఎపి మోడల్‌స్కూల్, పగిడ్యాల జెడ్పీపాఠశాలలో పాఠశాల యాజమాన్యకమిటీ ఎన్నికలు ఆగిపోయాయన్నారు. ప్రభుత్వం నుండి ఆదేశాలు రాగానే పాఠశాల యాజమాన్యకమిటీ ఎన్నికలు నిర్వహిస్తామనీ మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్ తెలిపారు.

## అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం

**పెద్దకడుబూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త**

విజయవాడ నడిబొడ్డున స్వరాజ్ మైదానంలో వైసిపి ప్రభుత్వం నిర్మించిన అతిపెద్ద అంబేద్కర్ విగ్రహ శిలా ఫలకముపై దాడికి నిరసనగా మండల కేంద్రమైన పెద్దకడుబూరులో స్థానిక ఎస్‌సి సెల్ వైసిపి నాయకుల ఆద్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేశారు. టిడిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాష్ట్రంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు రక్షణ కల్పించకపోవడం సిగ్గుచేటని విమర్శించారు. అలాగే మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పేరును చెరిపేయడం దారుణమన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు ముక్కరన్న, అర్లప్ప, జగతప్ప, ఏసన్న, సుందరం, హనుమన్న, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన వారిని అరెస్టు చేయాలి

**ఆదోని, ఆగస్టు 9, ప్రభాతవార్త :** విజయవాడలో ఉన్నటువంటి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నించిన టిడిపి అగ్రవర్ణాల గూండాలను వెంటనే అరెస్లు చేసి శిక్షించాలని వైసిపి పట్టణ అధ్యక్షుడు దేవా, మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు అన్నారు. ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం శ్రీనివాస్‌భవన్ కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద వైకాపా నాయకులు, కార్యకర్తలు నిరసన చేపట్టారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మొన్న అర్ధరాత్రి విజయవాడలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేయడం దారుణమన్నారు. రాష్ట్రంలో చంద్రబాబు, లోకేష్ రెడ్‌బుక్ పాలన నడుస్తుందన్నారు. ఎక్కడ చూసినా ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేస్తూ ప్రజల మీద దాడులు చేస్తూ వైసిపి నేతలను చంపుతూ రాక్షస ఆనందం పొందుతున్నారన్నారు. రాష్ట్రంలో రాక్షసపాలన జరుగుతుందని దీనిని అన్ని పార్టీలు తీవ్రంగా ఖండించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చలపతి, భాస్కర్, మహాత్మ స్వామి, ఫయాజ్, సిద్దమల్లికార్జున, తాయన్న, నల్లారెడ్డి, దానం వేణు, రామకృష్ణ, రమేష్, ఈరన్న, రైల్వే ఈరన్న, నాగరాజు, గంగాధర్, కోదండ, నరేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## 12 నుంచి శిక్షణా కార్యక్రమం

**పాములపాడు, ఆగష్టు 9, ప్రభాతవార్త:** ఈనెల 12 నుంచి 14వ తేది వరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనం నందు పంచాయితీరాజ్ సంస్థల ప్రజాప్రతినిధులకు, అదికారులకు వార్షిక ప్రణాళికపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సరస్వతీ శుక్రవారం తెలిపారు. శిక్షణా కార్యక్రమానికి సర్పంచ్‌లు, పంచాయితీకార్యదర్శులు తప్పనిసరిగా హాజరుకావాలని సూచించారు. పారిశుద్ధ్యం, జిపిడిపి, వీధి దీపాలు, సంపద తయారీ కేంద్రాల తయారీ వంటి అంశాలపై శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యేవారు. అధార్ జిరాక్స్ పత్రం, అధార్‌కు ఫోన్ నం.లింక్ అయిన ఫోన్‌ను అందుబాటులో ఉంచాలని తెలిపారు.

## అదివాసి హక్కులను పరిరక్షించాలి


**వెలుగోడు, ఆగష్టు 9, ప్రభాతవార్త:** అదివాసి హక్కులను పరిరక్షించాలని అఖీలభారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు నరసింహులు అన్నారు. శుక్రవారం ప్రపంచ అదివాసి దినోత్సవం సందర్భంగా అఖీల భారత రైతు కూలీ సంఘం అధ్వర్యంలో స్థానిక చెంచు కాలనీలో జిల్లా ఉపాధ్యక్షులు ఆనంద్ అధ్యక్షతన అదివాసి దినోత్సవం నిర్వహించారు. ఈసందర్బంగా నరసిహులు మాట్లాడుతూ సమాజంలో నూటికి 9 శాతం ఉన్న అదివాసుల సంఖ్య సుమారు దేశంలో 13 కోట్ల మంది జనాభా ఉన్నారని తెలిపారు. నాగరిక ప్రపంచానికి దూరంగా ఉంటూ అడవుల్లో పుట్టి అడవుల్లోనే జీవిస్తున్నారని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతాల్లో నేటికి కనీస వసతులు కూడ లేవన్నారు. గిరిజనులకు అటవీ హక్కుల చట్టాన్ని అమలు చేయాలని తెలిపారు. వెలుగోడులో పెద్దమల్లమ్మ చెరువు తూమును తెరవాలని, చెరువుకింద ఉన్న పోడు భూములను పంచాలన్నారు. ఈకార్యక్రమంలో ఆ సంఘం నాయకులు గోపాల్, కృష్ణ, అంకన్న, లింగమ్మ, గొలుసన్న తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పీని కలిసిన కప్పట్రాళ్ల బొజ్జమ్మ

**దేవనకొండ, ఆగస్టు 9, ప్రభాతవార్త**

కర్నూలు జిల్లా ఎస్పీగా ఇటీవల నూతనంగా భాద్యతలు చేపట్టిన బిందుమాధవ్ ఐపిఎస్‌ను టిడిపి రాష్ట్ర కార్యదర్శి కప్పట్రాళ్ల బొజ్జమ్మ, దేవనకొండ మాజీ ఎంపిపి రామచంద్రనాయుడులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్పీ బిందుమాధవ్ ఐపిఎస్‌కు పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోస్టుమార్టం గది సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరిన ఎస్ఐ



**మిడుతూరు, ఆగస్టు09, ప్రభాతవార్త;** మిడుతూరు సర్వజన వైద్యశాలలో పోస్టుమార్టం గది ఏర్పాటు చేయాలని వెంటనే సమస్య పరిష్కారానికి నిధులు మంజూరు చేయాలని ఎస్ఐ జగన్‌మోహన్ నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య దృష్టికి తీసుకొచ్చారు. ఇటీవల ప్రభుత్వ ఆస్పత్రిలో అభివృద్ధి పనులపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పై విషయాన్ని ఎస్ఐ ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. మండలంలో 24 గ్రామాలు ఉండగా ఏదైనాకారణం వల్ల మృతిచెందిన బాడీకి పోస్టుమార్టం చేయాల్సి వస్తే నందికొట్కూరుకు వెళ్లాల్సి వస్తుంది. దీంతో అక్కడికి వెళ్లడం వల్ల బాధితులకు వ్యయ ప్రయాసలు, బంధువల రాకతో అధికంగా ఖర్చు ఉంటుంది. అలాగే ఆస్పత్రికి వెళ్లే సమయంలేకున్నా ఒకరోజంతా నందికొట్కరులోని ఆస్పత్రిలో శవం వద్దనే బాధితులు, పోలీసులు ఉండాల్సిన పరిస్థితి ఉంటుంది. దీంతో అందరికీ ఇబ్బందే. ఎంతో అధునాతనంగా నిర్మాణం చేపట్టిన పోస్టుమ్టాం గదిని ఏర్పాటు చేయకపోవడం ముందుచూపు లేదనే విషయం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. కావునా బాధితులను, పోలీసులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి పెట్టి పోస్టుమార్టం గది సమస్య పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని పలువురు కోరుతున్నారు.

## తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరణ



**బండిఆత్మకూరు, ఆగష్టు 9, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు మండల నూతన తహశీల్దార్‌గా ధోని అల్‌ఫ్రేడ్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం రెవిన్యూ సిబ్బంది నూతన తహశీల్దాంకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ రెవిన్యూ పరమైన సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేసానని తెలిపారు. ఏమైనా సమస్యలు ఉంటే తనను కలువచ్చని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో మండలంలోని విఆర్వోలు పాల్గొన్నారు.

## కొలిమిగుండ్లలో మండల సర్వసభ్య సమావేశం



**కొలిమిగుండ్ల, ఆగస్టు9, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలోని ఎంపిడివో కార్యాలయంలో శుక్రవారం ఎంపిపి నాగవేణి అధ్య క్షతన ఇన్‌చార్జ్ ఎంపిడివో ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన శాఖల అధికారులు తమ త్రైమాసిక అభివృద్ధి నివేదికలను చదివి వినిపించారు. మండల అభివృద్ధికి, గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సహకరించాలని ఎంపిపి కారపాకుల నాగవేణి ఈ సందర్భంగా అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మీర్జాపురం సర్పంచ్ న్యాయవాది మహేశ్వరరెడ్డి, నాగిశెట్టిపల్లె సర్పంచ్ ఈశ్వరయ్య, కొలిమిగుండ్ల సర్పంచ్ శివ, కనకాద్రిపల్లె సర్పంచ్ శివ మరియు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సాఫ్ట్ స్కిల్స్ కోర్సులు ప్రారంభం



**నందికొట్కూరు, ఆగష్టు 9, ప్రభాతవార్త:** స్తానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫండమెంటల్స్ ఆఫ్ స్టాక్ మార్కెట్, ప్రోగ్రామింగ్ ఇన్ సి మరియు స్టాఫ్ట్ స్కిల్స్ అనే మూడు సర్టిఫికెట్ కోర్సులు ప్రారంభించడం జరిగిందని ప్రిన్సిపాల్ డా.ఆర్.సునీత తెలిపారు. శుక్రవారం కోర్సులకు సంభంధించిన బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతు ఆసక్తి కలిగిన విద్యార్థిని విద్యార్థులు కోర్సులలో తమ పేర్లను నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవచ్చునని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార క్రమంలో కోర్స్-కో ఆర్టినేటర్స్ డా.బి.సరళాదేవి,, పి.అమర్నాథ్‌రెడ్డి, శ్రీమతి ఘాన్సీ రాణి, పి.రవి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## మంచి ఫలితాలు సాధించిన ఆర్టీసీ సిబ్బందికి సన్మానం



**నందికొట్కూరు, ఆగష్టు 9, ప్రభాతవార్త:** గడిచిన నెలలో అత్యధికంగా కె.యం.పి.ఎల్. మరియు ఈపికే సాధించిన ఆర్టీసి డ్రైవర్లు మరియు కండెక్టర్లకు డిపో మేనేజర్ నాగేశ్వర్‌రావు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. శుక్రవారం స్తానిక ఆర్టీసీ డిపోలో జరిగిన అభినంధన సభలో డిపో మేనేజర్ మాట్లాడుతు ఆర్టీసీ సిబ్బంది అంకిత భావంతో పని చేసి డిపో అభివృద్ధికి పాటుపడాలని, అందరు బహుమతులు పొందేలా కృషి చేయాలని తెలిపారు. అనంతరం సిబ్బందికి ప్రోత్సహా బహుమతి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆదివాసి దినోత్సవ వేడుకలు

**మంత్రాలయం, ఆగష్టు 9, ప్రభాతవార్త:** నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ప్రపంచ ఆదివాసి దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎరుకల హక్కుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు మంత్రాలయం ఎస్ఐ గోపినాథ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధికి ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. ఆదివాసీల్లో చైతన్యం రావాలన్నారు. దేశంలో అభివృద్ధికి నోచుకోని కులాలు చాలా ఉన్నాయన్నారు. ఇటీవల ఎస్‌సి వర్గీకరణ విషయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పుచాలా గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో వైహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు ఎరుకల కృష్ణ, మండల అధ్యక్షులు బజారప్ప, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులు రామాంజినేయులు, వెంకటేష్, అంజి, హనుమంత తదితరులు పాల్గొన్నారు.

## పోష్టుమాస్టర్‌గా సాయికృష్ణగౌడ్

**నందికొట్కూరు, ఆగష్టు 9, ప్రభాతవార్త:** నందికొట్కూరు పోష్టుమాస్టర్(బజార్)గా శుక్రవారం పదవి భాధ్యతలు చేపట్టారు. నంద్యాల హెడ్ పోష్టాఫీసులో పనిచేస్తున్న ఈయన పదోన్నతిపై ఇక్కడికి బదిలిపై వచ్చారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న పోష్టుమాస్టర్ ఖాజా మొహిద్దీన్ బదిలిపై హెడ్ పోష్టాపీసుకు వెళ్లారు. పోష్టుమాస్టర్‌ను సిబ్బంది, పోష్టల్ ఏజెంట్లు సుధాకర్, కృష్ణారెడ్డి, మల్లికార్జున, ప్రసాద్, మద్దిలేటి మార్యద పూర్వకంగా కలిసి అభినంధనలు తెలిపారు.

## సిబిజి ప్లాంట్ ఏర్పాటుకు స్థల పరిశీలన

**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 9, ప్రభాతవార్త:** చెత్త నుండి బయో గ్యాస్ తయారుచేసే కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్ (సిబిజి) ఏర్పాటుకు కమిషనరు పివి రామలింగేశ్వర్ స్థలాన్ని పరిశీలించారు. శుక్రవారం స్వచ్ఛంద్ర కార్పొరేషన్, నగర పాలక ఇంజనీరింగ్, పట్టణ ప్రణాళిక అధికారులతో కలిసి కమిషనరు గార్గేయపురం దంపుయార్డులో స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా కమిషనరు మాట్లాడుతూ నగరంలో ప్రతియేటా టన్నుల కొద్ది వ్యర్థాలు ఉత్పత్తి అవుతుండడంతో భూమి కలుషితమై పోతుందని ఈసమస్యకు పరిష్కారంగా సిబిజి ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని కమిషనరు పేర్కొన్నారు. దీని ద్వారా చెత్త నుండి సంపద సృష్టించి, అలాగే పర్యావరణాన్ని పరిరక్షించవచ్చని తెలిపారు. సిబిజి ప్లాంట్ నిర్మాణానికి 10 ఎకరాల భూమి అవసరం అవుతుందని అక్కడ బయోగ్యాస్ తయారుచేసి వాహనాలకు నింపవచ్చన్నారు. కార్యక్రమంలో ఎంఈ షాకిర్, డిసిపి సంధ్య, డిఈఈ నరేశ్, ఏఈ దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధి టిడిపితోనే సాధ్యం

**వెలుగోడు, ఆగష్టు 9, ప్రభాతవార్త:** మత్స్యకారుల అభివృద్ధి టిడిపితో సాధ్యమని ఆ పార్టీ మండల అద్యక్షులు అన్నారపు శేషిరెడ్డి, పట్టణ అద్యక్షులు ఖలీల్ ఖాన్, తెలుగు రామాంజనేయులు, మధు, జయరాంలు అన్నారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో మత్స్యకారుల ప్రయోజనాలకు విఘాతం కలిగేలా తెచ్చిన జీఓనం.217ను రద్దుచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ధన్యవాదాలు తెలుపుతూ శుక్రవారం పార్టీ కార్యాలయం నందు చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మత్స్యకారుల సంక్షేమం చంద్రబాబుతోనే సాధ్యమని చెప్పారు. ఈకార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు, జనసేన నాయకులు శాలు బాష తదితరులు పాల్గొన్నారు.

## బసలదొడ్డిలో సర్పదోష నివారణ క్షేత్రంలో ప్రత్యేక పూజలు

– నాగులచవితి వేడుకలు సందర్భంగా భారీగా తరలివచ్చిన భక్తులు

**పెద్దకడుబూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని బసలదొడ్డి గ్రామంలో వెలసిన సర్పదోష నివారణ క్షేత్రం నందు శ్రీ సద్గురు విద్యాసాగర్ నందస్వామి ఆద్వర్యంలో నాగులచవితి వేడుకలు గురు, శుక్రవారాల్లో రెండ్రోజులు వైభవంగా జరిగాయి. గ్రామపెద్దల ఆద్వర్యంలో ప్రత్యేక పూజలు చేపట్టి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అలాగే కర్ణాటక నుండి వచ్చిన ప్రత్యేక భజన బృందం సభ్యులు భక్తులను ఆకట్టుకున్నారు. సర్పదోష నివారణ క్షేత్రం 23వ వార్షికోత్సవ వేడుకల సందర్బంగా ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ పీఠాధిపతి తెలిపారు. సాయంత్రం వేలాదిమంది భక్తుల మధ్య శ్రీ సద్గురుమాత శరవాంబ దేవికి శ్రీ సద్గురు వీరభద్ర మహాస్వాముల వారి ఛాయచిత్రాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. వేడుకల సందర్బంగా భక్తులు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు జి ఈరన్న, రాజోలు ఈరన్న, లంకారెడ్డి, శ్రీరాములు, నర్సి రెడ్డి శిష్య బృందం అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆశ్రమ క్షేత్రంలో జరిగిన వేడుకలను విజయవంతం చేసినందుకు గ్రామపెద్దలకు, గ్రామస్తులకు విద్యాసాగర్ నందస్వామి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సర్వసాధారణం

– నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు బెస్త గోవిందరాజులు

**ఆలూరు, ఆగస్టు 9, ప్రభాతవార్త :** ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి బదిలీ సర్వసాధారణమని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సభ్యులు బెస్త గోవిందరాజులు, అడ్వకేట్ బెస్త రంగనాథ్‌లు అన్నారు. శుక్రవారం ఆదోనిలో డిఎస్‌పి శివనారాయణ స్వామి బదిలీ సందర్బంగా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ డిఎస్పీ శివనారాయణ స్వామి తన విధుల పట్ల అంకిత భావంతో పనిచేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. ఆయన బదిలీపై ఎక్కడికి వెళ్లినా ఇలాగే ప్రజాభిమానం పొందాలని ఆకాంక్షించారు. అనంతరం డిఎస్పీ శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కత్తి హనుమంతరావు, బెస్త నరసింహులు, శంకర్, బెస్త హేమంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లమలలో చెంచు గిరిజన సమస్యలు పరిష్కరించాలి

: గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జవహర్‌నాయక్

: ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా ఘన సన్మానం

: ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు చెంచు గిరిజనులకు అందించే విదంగా కృషి





**ఆత్మకూరు, ఆగష్టు09, ప్రభాతవార్త:** నల్లమల అటవీ ప్రాంతంలో నివశించే చెంచు గిరిజన సమస్యలు పరిష్కరించే విదంగా ప్రభుత్వ అధికారులు పనిచేయాలని గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు జవహర్‌నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ ఆదివాసి గిరిజన దినోత్సవం సందర్భంగా నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి చేతుల మీదుగా దుశాలవలతో మెమెంటోతో జవహర్‌నాయక్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలోని ఆత్మకూరు మండలంలో అమలాపురం చెంచు గూడెంలో ఎన్నో సంవత్సరాల నుంచి చెంచు గిరిజనులకు పాఠశాల లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ఆ గూడెంలో పాఠశాల భవనంను ఏర్పాటు చేసే చెంచు గిరిజనులు తమ చదువును అభ్యశించేందుకు అధికారులు సహకరించిన వారవుతారని గుర్తు చేశారు. శ్రీశైలం ఆశ్రమ పాఠశాలలో అన్ని తరగతులకు ఉపాధ్యాయులను నియమించాలన్నారు. బైర్లూటి గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో పనిచేసే పురుష ఉపాధ్యాయులను బదిలీ చేయాలని అధికారులకు విన్నవించారు. గిరిజన ఆశ్రమ పాఠశాలలో గిరిజనులకే ఉపాధ్యాయులుగా నియమించాలని తెలిపారు. శ్రీశైలం ఐటిడిఏ కార్యాలయంలో పనిచేసే అధికారులను వెంటనే బదిలీ చేసి చెంచు గిరిజనుల అభివృద్ధికి సహకరించాలని వివరించారు. వివిద చెంచు గూడెలలో బాల కార్మికులను గుర్తించి వారి చదువులకు ప్రత్యామ్నాయంగా హస్టల్ వసతులు కల్పించి విద్యాబోదన అందించే విదంగా చొరవ తీసుకోవాలన్నారు. రాజకీయ నాయకులు సభలు, సమావేశాలకు ఉపాధ్యాయుల ఆత్మగౌరవం దెబ్బతీసే విదంగా డిప్యూటేషన్ వేయరాదని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే పారిశుధ్య కార్మికులకు 7నెలల జీతాలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వెంటనే ఉన్నతాధికారులు జీతాలను మంజూరు చేయాలని ప్రపంచ ఆదివాసి సమావేశంలో సమస్యలను జిల్లా అధికారుల ముందు వివరించిన్నట్లు తెలిపారు. నాకు ఘన సన్మానం చేసిన జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్, గిరిజన ఉద్యోగులకు, చెంచు గిరిజనులకు ప్రతి ఒక్కరికి పేరుపేరున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# జగనన్న కాలనీకి మోక్షం కలిగేనా..!



: పేదలకు ఇంటి కల నెరవేరేనా

: కొత్త పాలకులైన గృహాలను పూర్తి చేస్తారా

**ప్యాపిలి ఆగస్టు9 ప్రభాతవార్త:** పేదలు సొంత ఇంటి చేసుకోవాలని కలను నెరవేర్చుకోవడం కోసం కష్ట పడుతున్నారు. ప్రభుత్వాలు మారినా పేదల సొంత ఇంటి కల నెరవేరడం లేదు..పాలకులు అమలు చేస్తున్న గృహ నిర్మాణ పథకాలు ఊరిస్తున్నాయే తప్ప ప్రజలకు మాత్రం ఉపయోగ పడటం లేదు. పథకాల అమలులో నిబంధనల పేరిట లబ్ధిదారులకు మొండి చేయి చూపుతున్నారు. మండల కేంద్రమైన ప్యాపిలి పట్టణంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో ఇళ్లు నిర్మాణ దశలోనే ఉన్నాయి.మండలంలో 1516 లబ్ధిదారులకు గృహాలను మంజూరు చేశారు. 920 గృహాలు స్లాబ్ లెవెల్ వరకు నిర్మించారు. పేదలకు స్థలం కేటాయించి ప్రభుత్వం ఇచ్చే 1,80,000 రూపాయలతో ఇల్లు నిర్మాణం పూర్తి చేయడం కష్టమని లబ్దిదారులు తెలిపారు. అదే విధంగా కాలనీలో రోడ్లు, నీళ్లు, డ్రైనేజీ లేక నిర్మాణాలు ముందుకు సాగడం లేదని చెప్పవచ్చు. జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు అన్ని వసతులు పూర్తి అవుతాయని పెట్టుకున్న ఆశలు నీరుగారిపోయాయి. అధికారంలోకి వచ్చిన టిడిపి ప్రభుత్వమైన పట్టించు కుంటుందని లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారు..టిడిపి ప్రభుత్వం పేదవారి ఇళ్ల పూర్తికి కృషి చేస్తుందని ఆశిస్తున్నారు.జగనన్న కాలానికి అదృష్టం వస్తుందా లేదా అన్నది కాలమే నిర్ణయిస్తుంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేదల సొంత ఇంటి కల నేరవేరే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరారు.

## గత పాలకుల నీర్లక్ష్యం నేను చేయలేను

: ప్రభుత్వ బాలికల చదువే నాధ్యేయం- ఎమ్మెల్యే బివి



**ఎమ్మిగనూరు, ఆగష్టు09 ప్రభాతవార్త:** ఎమ్మిగనూరు మాచాని సోమప్ప బాలికల ఉన్నత పాఠశాల అంటే నాకు గుండెకాయని ఇక్కడ నేర్చుకుంటున్న పిల్లలు నాపిల్లలుగా బావించి పనిచేస్తనాని స్థానిక శాసనసభ్యులు డాక్టర్ బివి జయనాగేశ్వరరెడ్డి అన్నారు. శుక్రవారం పాఠశాల తనిఖిలో భాగాంగా మొదటి సారి రావడం నాకు ఎంతో అనందముగా ఉందని ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలగా రెండవ స్థానంలో అత్యధికంగా పిల్లలు ఉండి ఉన్నతమైన విద్యను పోందుతున్న పిల్లలకు గత పాలకుల నీర్లక్ష్యం వల్ల వారికి వసతులు కల్పిచడంలో వారు చూపిన చోరవ ఎంతగానో నాకు బాదావేస్తుందని నాన్‌ఫైన్నానియల్ క్రిందాకూడా వారు పనులు చేయలేక పోయారని రాబోయే రోజులల్లో పాఠశాలకు రాష్ట్ర స్థాయిలో పెద్దలకు తెలిపి పాఠశాలకు సరైన వసతులు 3500 మంది పిల్లలకు 63మంది ఉపాద్యాయులు ఉంటే వారికి విద్య ఎవిధంగా అందిస్తారాని ఇదే పాఠశాల నందు విద్యను నేర్చుకోని ఉపాద్యాయులుగా రావడం జరిగిందిని వారు కాబట్టి పిల్లలకు మంచి విద్యను అందిస్తున్నారని వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. విద్యశాఖా మంత్రి లోకేష్ బాబు దృష్టికి తీసుకోని వాటిని పరిష్కిరిస్తనాన్నారు. క్రీడాలు ప్రత్యేకంగా వారికి అందేవిధంగా నేను కృషిచేస్తనాన్నారు.త్వరలో పాఠశాలకు కావాలసి మౌలిక వసతులును సమకూర్చుబాద్యత నేను తీసుకోంటానాని తెలిపారు. ఈకార్య క్రమంలో పాఠశాల చైర్మన్ రంగమ్మ ఎంఈఓ, ప్రదానోపాద్యాయులు, టీడిపి నాయకులు పాల్గోన్నారు.


## మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి నివాసంలో వైభవంగా వరలక్ష్మి వ్రతం



**బనగానపల్లెరూరల్, ఆగస్టు9, ప్రభాతవార్త:** రాష్ట్ర రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు మరియు పెట్టుబడుల శాఖ మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి స్వగృహంలో శ్రావణమాసం తొలి శుక్రవారం కావడంతో ఆయన సతీమణి, రాష్ట్ర థ్రోబాల్ చైర్‌పర్సన బీసీ ఇందిరారెడ్డితోపాటు కుటుంబ సభ్యులు ఘనంగా వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. ఈ మేరకు మంత్రి దంపతులు శ్రీ లక్ష్మీదేవి ప్రతిమకు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే లక్ష్మీదేవి పూజతోపాటు వరలక్ష్మీవ్రతాన్ని సాంప్రదాయబద్ధంగా అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మంత్రి కుటుంబ సభ్యులతోపాటు కుమార్తె బీసీ మనోరమ, కోడలు క్షీరారెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆర్టీసీ ప్రయాణికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయం

- నాలుగు నూతన ఎక్స్‌ప్రెస్ బస్సులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ పార్ధసారథి



**ఆదోనిలీగల్, ఆగస్టు09, ప్రభాతవార్త;** ఆర్టీసీ ప్రయాణికుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని ఆదోని ఎమ్మెల్యే డాక్టర్ పి.వి.పార్ధసారథి అన్నారు. శుక్రవారం ఆదోని ఆర్టీసీ డిపోలో డీఎం మహమ్మద్‌రఫిక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆదోని డిపోలో నాలుగు కొత్త ఎక్స్‌ప్రెస్ బస్సులను ఎమ్మెల్యే చేతులమీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రయానికుల సౌకర్యార్థం పాత బస్సుల స్థానంలో నాలుగు కొత్త ఎక్స్‌ప్రెస్ బస్సులను ప్రవేశపెట్టగా ఇందులో రెండు బస్సుఉ బెంగళూరు సర్వీసుకు, మిగిలిన రెండు శ్రీశైలం సర్వీసులకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బస్సు నంబర్లు ఏపీ39జెడ్ 0737, ఏపీ39జెడ్ 0698, ఏపీ39జెడ్ 0690, ఏపీ39జెడ్ 0746 సర్వీసులుగా ఉన్నాయన్నారు. ప్రయాణికులు ఈ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ డిపో మేనేజర్‌తో పాటు ఎస్‌టీఐ రాఘవేంద్ర, యూనియన్ నాయకులు, బీజేపీ అసెంబ్లీ కో కన్వీనర్ నాగరాజుగౌడ్, ఆచారి, జిల్లా జనరల్ సెక్రటరీ ఉపేంద్ర, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

# చదువుతోనే ఉన్నత శిఖరాలు - కలెక్టర్

: బాలికల గిరిజన గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీ

: గురుకుల పాఠశాలలోని సౌఖర్యాలు, పనితీరు పట్ల సంతృప్తి





**కర్నూలు, ఆగస్టు 09, ప్రభాతవార్త :** పట్టుదలతో చదివి కన్న కలలను సాకారం చేసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా 10వ తరగతి విద్యార్థులను ఉద్దేశిస్తూ తెలిపారు. శుక్రవారం స్థానిక బి క్యాంప్ లోని బాలికల గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పదవ తరగతి, తొమ్మిదవ తరగతి విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ క్లాస్ రూమ్ లో పదవ తరగతి, తొమ్మిదవ తరగతి విద్యార్థులు ఎంతమంది ఉన్నారనే వివరాలను ప్రిన్సిపల్ ని అడిగి తెలుసుకున్నారు.. వివిధ సబ్జెక్ట్ లకు సంబంధించిన ఉపాధ్యాయులు పాఠాలను ఇంగ్లీషులో చెప్తున్నారా? లేదా? ఒకవేళ పాఠాలు ఏవైనా అర్థం కాకపోతే ఉపాధ్యాయులు ఇంటరాక్టివ్ ఫ్లాట్ ప్యానల్ ద్వారా వీడియో రూపంలో వివరిస్తున్నారా? లేదా? గణితం, ఇంగ్లీష్, సైన్స్ సబ్జెక్ట్ లలో ఇప్పటివరకు ఎన్ని చాప్టర్ లు చెప్పారని పదవ తరగతి విద్యార్థులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు.. మీరు జీవితంలో ఏం అవ్వాలను కుంటున్నారు? మీ ఆశయాలు ఏంటి? అని కలెక్టర్ పదవ తరగతి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. చాలా మంది విద్యార్థులు జీవితంలో కలెక్టర్, ఎస్పీ, డాక్టర్, లాయర్ స్థానాల్లో ఉండాలనుకుంటున్నామని వారి యొక్క ఆశయాలను కలెక్టర్ కి తెలిపారు.. కలెక్టర్ స్పందిస్తూ జీవితంలో ఏదైనా ఆశయం సాధించుకోవాలని అనుకోవడంలో తప్పు లేదని, కానీ వాటిని సాధించే విషయంలో పట్టుదలతో చదివి కన్న కలలను సాకారం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు.. కలలు కనండి వాటిని సాధించేందుకు శ్రమించండి అనే అబ్దుల్ కలం కొటేషన్‌ను కలెక్టర్ ఈ సందర్భంగా విద్యార్థులకు గుర్తు చేశారు. ప్రతి ఒక్క విద్యార్థికి ఒక ఆశయం ఉండాలని అప్పుడే ఆ ఆశయం నెరవేర్చుకునేందుకు వారు కష్టపడతారని, ఆశయం లేని విద్యార్థులు ఎవరు ఉండకూడదని కలెక్టర్ పేర్కొన్నారు. ఆశయం ఉన్న విద్యార్థులకు నిద్ర సైతం లేకుండా వాటిని సాధించేందుకు కష్టపడతారన్నారు. జీవితంలో బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో స్థిరపడి సమాజ సేవ చేయాలనుకుంటే, ఇక్కడ ఉన్న అధికారులను, ఉపాధ్యాయులను ఉదాహరణగా తీసుకొని ప్రతిరోజు బాగా కష్టపడి చదువుకోవాలని విద్యార్థులకు కలెక్టర్ సూచించారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, సంత్ సేవాలల్ చిత్రపటాలకు పూలమాలవేసి కలెక్టర్ నివాళులర్పించారు..గురుకుల పాఠశాలలోని ఆర్‌ఓ వాటర్ ప్లాంట్ ద్వారా కొళాయి కి వస్తున్న త్రాగు నీరు కలెక్టర్ స్వయంగా త్రాగి సంతృప్తి వ్యక్తం చేశారు.. అదే విధంగా వంటశాలను కలెక్టర్ పరిశీలిస్తూ వంటశాలలో పనిచేస్తున్న వారి వివరాలను ప్రిన్సిపల్ ని అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు. బాత్రూం, పరిసరాల శుభ్రత పనితీరు పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.. 3, 4 వ తరగతి విద్యార్థుల క్లాస్ రూమ్ ను పరిశీలిస్తూ మూడో తరగతి చదువుతున్న దేవకి అనే అమ్మాయితో కలెక్టర్ మాట్లాడుతూ ఏ ఊరు నుండి వచ్చావు? మెనూ ప్రకారమే భోజనం ఇస్తున్నారా? యూనిఫామ్, బ్యాగ్స్, షూస్, బెల్ట్, టెక్స్ట్ బుక్స్ , నోట్ బుక్స్ అందజేశారా? లేదా? అని విద్యార్థులను అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు..కార్యక్రమంలో కర్నూలు ఆర్డీవో శేషిరెడ్డి, ఇన్చార్జి గిరిజన సంక్షేమ అధికారి రంగలక్ష్మి దేవి, కల్లూరు తహసీల్దార్ ఆంజనేయులు,గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మి గుర్రప్ప తదితరులు పాల్గొన్నారు..


## గిరిజన సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తాం

-ఘనంగా ప్రపంచ ఆదివాసీ దినోత్సవ వేడుకలు : జిల్లా కలెక్టరు రాజకుమారి



**నంద్యాల, ఆగస్టు 9, ప్రభాతవార్తప్రతినిధి :** ప్రకృతి దగ్గరగా జీవిస్తున్న చెంచు, సుగాలి, ఎరుకల, యానాది తదితర జాతుల జీవన ప్రమాణాలు పెంపొందించేందుకు కలిసి కట్టుగా కృషిచేద్దామని జిల్లా కలెక్టరు రాజకుమారి పిలుపునిచ్చారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని సెంటినరీ హాల్‌లో ఆదివాసీ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. వేడుకలకు జిల్లా కలెక్టరు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వేడుకల్లో గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు రాజు నాయక్, అల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటరమణ నాయక్, ఎస్టీసెల్ అధికార ప్రతినిధి స్వామి నాయక్, రాష్ట్ర యువజన వర్కింగ్ ప్రసిడెంట్ బాలనాయక్, అల్ ఇండియా బంజారా సేవా సంఘం నాయకులు శ్రీనివాసనాయక్, దాసు నాయక్, ఎస్ రామచంద్రుడు, జవహర్ నాయక్,గోపాల్ నాయక్, చిటికెల సలోమి తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ చెంచు, సుగాలి, యానాది, ఎరుకల తదితర జాతుల జీవన ప్రమాణాల పెంపుదలకు అందరం కలిసి కట్టుగా ఉమ్మడి ప్రయత్నం చేయాలన్నారు. ఆదివాసీ హక్కుల పరిరక్షణ కోసం 1994లో ఐక్యరాజ్యసమితి ప్రతి సంవత్సరం ఆగష్టు 9న ప్రపంచ వ్యాప్తంగా ఆదివాసుల దినోత్సవం జరుపుకోవాలని సూచించిందన్నారు. జిల్లాలో 49 గిరిజన ప్రాంతాల్లో ఉన్న తల్లిదండ్రులందరు తమ పిల్లలను పాఠశాలలకు పంపిచేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పిల్లల నైపుణ్యాన్ని బట్టి ఉపాధ్యాయులు విద్యాబుద్ధులు నేర్పించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం నిర్ధేశించిన మెను ప్రకారం పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు అందిస్తున్నామన్నారు. 8వ తరగతి అపై చదువులు చదివేందుకు అడపిల్లలను పంపకుండా పెళ్లిలు చేసే సాంప్రదాయానికి స్వస్తి పలకాలన్నారు. మగపిల్లలను, అడపిల్లలను సమదృష్టితో చూసి సమాన అవకాశాలు కల్పించాలని కలెక్టరు ఈసందర్భంగా కోరారు. సంఘ నాయకులు వివరించిన సమస్యలన్ని నోట్ చేసుకున్నామని వాటన్నింటిని పరిశీలించి ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పిల్లలు మాధకద్రవ్యాలకు అలవాటుపడి బానిసలు కాకుండా తల్లి దండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. మహానంది, అహోబిలం, పాణ్యం ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు చక్కటి నృత్యప్రదర్శన ప్రదర్శించారని మరిన్నిమెలకువలు నేర్చుకొని అంతర్జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చే విధంగా ప్రదర్శనలు ఇవ్వాలని కలెక్టరు అకాంక్షించారు. ఈకార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి శివప్రసాద్, అన్ని కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కప్పట్రాళ్లను సందర్శించిన జిల్లా ఎస్పీ



**దేవనకొండ, ఆగస్టు 9, ప్రభాతవార్త** మండలంలోని ఫ్యాక్షన్ గ్రామమైన కప్పట్రాళ్ల గ్రామాన్ని జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఐపిఎస్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గ్రామప్రజలు ఘర్షణలకు తావివ్వకుండ కలిసిమెలసి ప్రశాంత జీవనం గడపాలని తల్లిదండ్రులు తమ పిల్లలను మంచి విద్యావంతులుగా తీర్చిదిద్దాలని కోరారు. ఉన్నత స్థాయి విద్యను అందించినప్పుడే అభివృద్ధి చెందుతారన్నారు. విద్యతోనే ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. గ్రామ దత్తత పుత్రుడు ఆంధ్రప్రదేశ్ ఐజి ఆకె రవికృష్ణ ఎస్పీగా పనిచేసినప్పుడు గ్రామాన్ని ఎంతో అభివృద్ధి చేశాడని త్వరలో కప్పట్రాళ్లకు రానున్నట్లు తాను కూడా ఐజితో మాట్లాడడం జరిగిందన్నారు. గ్రామంలోని పోలీస్ పికెట్‌ను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ డిఎస్పి శ్రీనివాసరెడ్డి,స్థానిక సిఐ శ్రీనివాసులు,సర్పంచ్ చెన్నమనాయుడు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు త్వరగా పరిష్కరించండి

- నగర పాలక అధికారులకు మంత్రి టీజీ ఆదేశం



**కర్నూలు హాస్పిటల్, ఆగష్టు 9, ప్రభాతవార్త:** ప్రజలు తెలుపుతున్న సమస్యలు త్వరగా పరిష్కరించాలని సంబంధిత అధికారులను రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్, వాణిజ్యం శాఖల మంత్రి టీజీ భరత్ అదేశించారు. శుక్రవారం 15వ వార్డు బుధవార పేటలో నగర పాలక అదికారులతో కలిసి మంత్రి విస్తృంగా పర్యటించి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. బుధవారపేట నందు హంద్రీనది ఒడ్డున రక్షణ వలయం మోడ్రన్ టాయిలెట్లు, పైపులైన్లు, సిసి డ్రైనేజీ కాల్వలు కావాలని స్థానికులు కోరగా వెంటనే వాటి నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి సూచించారు. కార్యక్రమంలో కమిషనరు పివి రామలింగేశ్వర్, ఆరోగ్య అధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, డిఈఈ రవిప్రకాష్‌నాయుడు, ఏఈ జనార్ధన్, సెక్రెటరీ నాగరాజు, కార్పొరేటర్లు శివమ్మ, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తా

; సీఐ పి.వి.సూర్యమోహన్‌రావు

– అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తాం



**ఆదోనిటౌన్, ఆగస్టు09, ప్రభాతవార్త;** ఆదోని టూటౌన్ పోలీస్‌స్టేషన్ నూతన సీఐగా పి.వి.సూర్యమోహన్‌రావు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తాను ఏపీ జెన్‌కో నుంచి ఆదోనికి బదిలీపై రావడం జరిగిందన్నారు. టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని చెప్పారు. సమస్యలు ఉన్న ప్రజలు నేరుగా తనదృష్టికి తీసుకురావాలని, మధ్యవర్తులను ఆశ్రయించి మోసపోవద్దని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటివారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ గోపీ కర్నూలు ఎస్పీ వీఆర్‌కు వెళ్లారు.

## అవుకుకు నేడు మంత్రి బీసీ రాక



**అవుకు, ఆగష్టు 9, ప్రభాతవార్త:** అవుకు రిజర్వాయర్‌కు శనివారం నిర్వహించే జలహారతి కార్యక్రమానికి రోడ్లు మరియు భవన నిర్మాణశాఖ మంత్రి బీసీ జనార్థన్‌రెడ్డి వస్తున్నట్లు అవుకు మండల టిడిపి నాయకులు ఉగ్రసేనా రెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఉగ్రసేనారెడ్డి మాట్లాడుతూ శనివారం సాయంత్రం 3.30 గంటలకు మంత్రి తాడిపత్రి రోడ్డు నందు రిజర్వాయర్ వద్ద జలహారతి ఇవ్వడం జరుగుతుందని కావునా మండలంలోని మరియు పట్టణంలోని టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు తప్పక హాజరయి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన తెలిపారు.

## నగరాన్ని స్మార్ట్ సిటిగా తీర్చిదిద్దుతాం

– మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట

– ప్రజల సహకారంతో ప్రణాళిక బద్ధంగా ముందుకు

– మంత్రి టీజీ భరత్



**కర్నూలు మున్సిపల్, ఆగష్టు 9, ప్రభాతవార్త:** కర్నూలు నగరాన్ని స్మార్ట్ సిటిగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. శుక్రవారం 51 వార్డు ఈసిఎం కాంపౌండ్ నందు రూ.50 లక్షలతో సిసి డ్రైన్ నిర్మాణానికి మంత్రితో పాటు నగర మేయర్ బి వై రామయ్య, కమిషనర్ పివి రామలింగేశ్వర్‌లు శంఖుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి భరత్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో తాను ఇంటింటికి తిరిగినప్పుడు ప్రజల నుంచి అనేక సమస్యలు తన దృష్టికివచ్చాయని వాటన్నింటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని ప్రజల పరస్పర సహకారంతో ప్రణాళిక బద్ధంగా ముందుకెళ్తామని మంత్రి పేర్కొన్నారు. పాతబస్తీలో విద్యుత్ తీగలు వ్రేలాడుతున్నట్లు ప్రజల నుంచి అధిక సంఖ్యలో ఫిర్యాదులు వస్తున్నాయని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఇప్పటికే అదేశించామన్నారు. కార్యక్రమంలో ఎంఈ షాకిర్, డిఈ గిరిరాజు, ఆరోగ్యధికారి విశ్వేశ్వర్‌రెడ్డి, ఎఈ ప్రవీన్‌కుమార్‌రెడ్డి, సెక్రెటరీ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోనే నెంబర్1 క్రిమినల్ లీడరు.. వైయస్ జగన్

: సిబిఐ కోర్టుకు వెళ్లకుండా ఉండేందుకే ప్రతిశుక్రవారం ఒక కార్యక్రమం.. జగన్‌పై మంత్రులు, ఎమ్మెయల్‌ఎలు ఫైర్



**నంద్యాల, అగస్టు 9ప్రబాతవార్తప్రతినిధి** దేశంలోనే నెంబరు వన్ క్రిమిరల్ లీడరు వైయస్ జగన్ అని నేషనల్ మీడియాచేబుతోందని సిబిఐ కోర్టుకు వెళ్లకుండా ఉండేందుకే ప్రతి శుక్రవారము ఏదో ఒక కార్యక్రమాన్ని జగన్ ఏర్పాటు చేసుకుంటున్నారని రాష్ట్ర మంత్రులు యన్‌యండి ఫరూక్, బిసి జనార్ధనరెడ్డి యంపి బైరెడ్డి శబరి ఎమ్మెయల్‌ఎలు భూమా అఖిలప్రియ, బుడ్డారాజశేఖరెడ్డి, గిత్తజయసూర్య టిడిపి జిల్లా అద్యక్షులు మల్లెల రాజశేఖరులు విమర్శించారు. నంద్యాల టిడిపి జిల్లా కార్యాలయంల ఏర్పాట్లు చేసిన విలేకర్ల సమావేషములో మంత్రులు యన్‌యండి ఫరూక్‌చ బిసి జనార్ధనరెడ్డి ఎమ్మెయల్‌ఎలు భూమా అఖిలప్రియ, బుడ్డా రాజశేఖరెడ్డి గిత్త జయసూర్య.యంపి బైరెడ్డి శబరిలు విరుచకుపడ్డారు. మంత్రి ఫరూక్ మాట్లాడుతూ కక్ష సాదింపు చర్యలకు హత్యా రాజకీయాలకు దూరంగా ఉండాలని ముఖ్య మం త్రి చంద్రబాబునాయుడు తమకు క్లియర్‌గా చెప్పారన్నారు. జగన్ ఇకనైనా హత్యా రాజకీయాలపై మాట్లాడటము మానుకోవాలని రాష్ట్ర అబివృద్ధి గురించి మాట్లాడితే బాగుటుందని ఫరూక్ హితవు పలికారు. బిసి జనార్ధరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో హత్యా రాజకీయాలు జరుగుతున్నాయని జగన్ మాట్లాడటము దైయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉన్నాయన్నారు. జగన్ పాలనలో 2686 హత్యలు జరిగాయాన అయనపై కూడా కేసులు పెట్టాలన్నారు. మీ కుటుంబ చరిత్ర అంతా రక్త చరిత్రే అని జగన్‌పై బిసి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. సీతారామాపురంలో రెండు పార్టిల మద్య గొడవ జరగలేదని రెండు కుటుంబాల మద్య గొడవ జరిగిందన్నారు. యంపి బైరెడ్డి శబరి మాట్లాడుతూ జగన్ మాట్లాడుతుంటే దయ్యాలు వేదాలు వల్లింఇచనట్లు ఉందనిబాబాయ్ భత్య జరిగినా రక్త చరిత్ర అని టిడిపిపై అరోపించారని బాబు లోకేష్ ను విమర్శించే హక్కు జగన్‌కు లేదన్నారు.డాక్టరు సుదాకరు అబ్దుల సలాం కుటుంబము చనిపోతే ఎందుకు రాలేదని నిలదీవారు. మాటకు రెడ్‌బుక్కు ఒక్కటే కనిపిస్తుంది ఇంకా రెడ్‌బుక్కు తెరవలేదని యంపి బైరెడ్డి శబరి అన్నారు. అళ్లగడ్డ యంయల్‌ఎ భూమా అఖిలప్రియ మాట్లాడుతూ కుటుంబాలమద్య జరిగిన ఘర్షణ వల్లే మర్డర్ జరిగిందన్నారు. జగన్ ఇకనైనా శవరాజకీయాలు మానుకోవాలని హితలవు చెప్పారు. నంద్యాలో కానిస్టేబుల్ సురేంద్ర మర్డర్ అబ్దుల్ సలాం, సూసైడ్ ఘటనలు జరిగినప్పుడు జగన్ నంద్యాలలకు ఎందుకు రాలేదని అఖిలప్రియ ప్రశ్నించారు,నంద్యాల శిల్పావెంచర్‌లో ఒ మైనరు బాలికలపై అత్యాచారము చేసి హత్య చేస్తే జగన్ ఎంవదుకు స్పందించలేదన్నారు. శ్రీశైలం ఎమ్మెయల్‌ఎ బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ జగన్ చుట్టూ ఉన్న నాయకులు మైండ్ క్రిమినల్ మైండ్ అని శవరాజకీయాలు చేయడములో వారికి సాటి ఎవరు లేరని వారి పార్టీ పుట్టిందే శవ రాజకీయాలపైన అని వైసిపి నాయకులుపై విరుచుకుపడ్డారు. ఎవరికి భయపడే ప్రసకి ంత లేదిన ఇక్కడుండేది బుడ్డా రాజశేఖరరెడ్డి అని హెచ్చరించారు.మా కుటుంబం రాజకీమాల్లో 50సంవత్సరాలనుండి ఉందని ఏ విషయం చర్చించడానికి అయిని మేము రెడీ అని సవాల విసిరారు. నందికోట్కూరు యంయల్‌ఎ గిత్తా జయసూర్య మాట్లాడుతూ రాజకీయాలు అంటే హుఏందాగా చేయాలే తప్ప ఇలా శవ రాజకీయాలు చేయకూడదని భవిషత్తులో జగన్ అరాచకాలని బయటకు తీస్తామని వారి వెంట తిరగే నాయకులు ఎవరైతే తప్పు చేసి ఉంటారాఽ వారిన ఖచ్చితదంగా చట్టం శిక్షిస్తుందని తెలిపారు.